జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 4 సంచిక 193 | హైదరాబాద్, మే 02 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


## చిక్కుల్లోకి కేసీఆర్..!

**ఈటల పై టీఆర్ఎస్ వ్యూహం బెడిసికొడుతోందా..?**

**విపక్షాలకు అస్త్రంగా ఈటల ఎపిసోడ్**

**కేసీఆర్‌కే నష్టమంటున్న విశ్లేషకులు**

**మిగతా వారిపై చర్యలేవని నిలదీస్తున్న నేతలు**



హైదరాబాద్, మే 01, ప్రజాపాలన ప్రతినిధి:మంత్రి ఈటల రాజేందర్‌పై భూకబ్జా ఆరోపణలు రావడం, దానిపై వెంటవెంటనే ప్రభుత్వం వ్యవహరించిన తీరు తిరిగి అధికార పార్టీకే నష్టం చేకూరుతున్నట్లుగా కనిపిస్తోంది. ఎందుకంటే ఈ సందర్భాన్ని పూర్తిగా ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయి. అయితే, మంత్రులు,హొటీఆర్ఎస్‌హొఎమ్మెల్యేలపై గతంలో వచ్చిన భూ కబ్జా ఆరోపణల మాటేంటని విపక్షాలు నిలదీస్తున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేల్లో ముఖ్యంగా మంత్రి సీహెచ్ మల్లారెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, యాదగిరి రెడ్డి విషయంలో గతంలో చోటుచేసుకున్న భూ కబ్జా పరిణామాలను వారు ప్రస్తావిస్తున్నారు. ఇటీవలే మంత్రి మల్లారెడ్డి ఫోన్ ద్వారా రియల్టర్‌ను డబ్బు డిమాండ్ చేసినట్లుగా ఓ ఆడియో టేప్ వైరల్ అయిన సంగతి తెలిసిందే. అంతకు ముందు ఎమ్మెల్యే ముత్తిరెడ్డిపై కూడా ఇలాంటి ఆరోపణలు వచ్చాయి.వీహెచ్, జీవన్ రెడ్డి, దోసోజు శ్రవణ్ వంటి కాంగ్రెస్ నేతలతో పాటు బీజేపీ నుంచి బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, విజయశాంతి నేతలు కేసీఆర్‌పై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. మంత్రులు మల్లారెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి సహా గతంలో ఎమ్మెల్యేలపై వచ్చిన ఆరోపణలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మీడియా సమావేశంలో వరుసగా గుర్తు చేశారు. వారు ఎక్కడెక్కడ భూములను కబ్జా చేశారనే వివరాలను సర్వే నెంబర్లతో సహా ప్రస్తావించారు. మంత్రులు, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మొత్తం 77 మందిపై భూకబ్జా ఆరోపణలు ఉన్నాయని బండి సంజయ్ ఆరోపించారు. కలెక్టర్‌గా ధర్మారెడ్డి, జాయింట్ కలెక్టర్‌గా నగేష్ పదవుల్లో ఉన్నప్పుడు **(మిగతా 2లో...)**

## ప్రైవేటోళ్లు దోసుకుంటుండ్రు..!

- **ప్రైవేట్, కార్పొరేట్ దోపిడీ కి అడ్డుకట్ట ఏది..?**
- **ఆసుపత్రుల వ్యవహారం పై వెళ్ళువెత్తు తున్న విమర్శలు కోవిడ్ వైద్య సేవల పట్టిక**
- **ఏర్పాటు చేయాలని రోగుల డిమాండ్**




మంచిర్యాల, మే 01, ప్రజాపాలన ప్రతినిధి:మంచిర్యల జిల్లా కేంద్రంలో లో కరోనా విజృంభించింది. మహారాష్ట్ర నుంచి నిత్యం వైద్య సేవల కోసం జిల్లా కేంద్రానికి వస్తున్న కరోనా పేషెంట్ లు, వారిని తీసుకుని వచ్చిన బందువులు ,కుటుంబ సభ్యుల కోవిడ్ నిబంధనలు పాటించ కుండా పోవడంతో తో సిటి అంతా వ్యాధి వ్యాపించింది. దీంతో మంచిర్యల జిల్లా లో ఈ నెల 8వరకు సంపూర్ణ లాక్ డౌన్ విదించుకునే పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా గాడుపు ఉన్నపుడే తూర్పార బట్టుకోవాలని తలసిన ప్రైవేటు, కార్పోరేట్ ఆసుపత్రులు కొన్ని కరోనా వైద్యం పేరుతో అడ్డోలు గా దండుకుంటూ కోట్లు కూడబెట్టుకునే పనిలో బిజీ అయిపోయాయి. గతంలో పలుసం ఘటనలు జరిగినప్పుడు పోలీసుల సహకారంతో ఊపిరి పీల్చుకున్నా ఆసుపత్రులు నేడు కొందరు రాజకీయ నాయకుల అండతో వారినే శాసించే విదంగా తయారయ్యాయనే విమర్శలు వస్తున్నాయి.

**అంబులెన్స్ డ్రైవర్ లే ఆదాయ మార్గాలు**

అసుపత్రుల పిఆర్వోలు జిల్లా అంతటా తిరుగుతూ ఆర్ఎంపి , పియంపి లతో ఆర్థిక లావదేవీల ఒప్పందం చేసుకుని వారి ద్వారా రోగులను ఆకర్శించి సోమ్ము చేసుకునేవారు నేడు కరోనా కాలంలో అంబులెన్స్ డ్రైవర్ లు పెద్ద ఆర్థిక వనరులు గా మారారు. పేషెంట్ ను తీసుకుని వస్తే పేషంట్ వైద్యం తో సంబందం లేకుండా కొన్ని ఆసుప త్రుల యజమానులు అంబులెన్స్ డ్రైవర్ కు రూ2000/- నగదు ఇస్తున్నట్లు సమాచారం. ఆసుపత్రికి సంబంధించిన పిఆర్వోలు అయా గ్రామంలో ని ఆర్ఎంపీ ల ద్వారా పేషెంట్ యొక్క ఆర్థిక సమాచారం తీసుకుని అందినంత దండుకుంటూ కోట్ల కూడబెడుతు న్నారు. **(మిగతా 2లో...)**

## హైదరాబాద్ చేరిన రష్యా వ్యాక్సిన్

దిల్లీ,మే 01, ప్రజాపాలన ప్రతినిధి: భారత్‌లో మరో వ్యాక్సిన్ త్వరలో అందుబాటులోకి రానుంది. రష్యా అభివృద్ధి చేసిన స్పుత్నిక్-వి టీకాలు మాస్కో నుంచి ప్రత్యేక విమానంలో నేశనివారం హైదరాబాద్ చేరుకున్నాయి. తొలి విడతలో భాగంగా 1.5 లక్షల వయల్స్ భారత్‌కు అందాయి. వీటిని తొలుత భారత్‌లో స్పుత్నిక్-వి క్లినికల్ ట్రయల్స్ నిర్వహించిన డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌కు అందించనున్నారు. కసౌలీలోని సెంట్రల్ డ్రగ్స్ ఆమోదం లభించిన తర్వాత రెడ్డీస్ ల్యాబ్స్ వీటిని వ్యాక్సినేషన్ ప్రక్రియకు అందించనుంది.హొ ఈ నెలలోనే మరో మూడు మిలియన్ల డోసులు, జూన్‌లో ఐదు మిలియన్లు, జులైలో మరో 10 మిలియన్ల డోసులు భారత్‌కు రానున్నట్లు దౌత్య వర్గాలు ఇటీవల వెల్లడించాయి.రష్యన్ డైరెక్ట్ ఇన్వెస్టిమెంట్ ఫండ్(ఆర్‌డీఐఎఫ్) సహకారంతో గమలేయా ఇన్‌స్టిట్యూట్ తయారు చేసిన స్పుత్నిక్ టీకాను భారత్‌లో ఉత్పత్తి, పంపిణీకి గతేడాది



సెప్టెంబర్‌లోనే డాక్టర్ రెడ్డీస్‌తో ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా.. రెండు, మూడో దశ క్లినికల్ ట్రయల్స్ నిర్వహించిన డాక్టర్ రెడ్డీస్ భారత్‌లో అత్యవసర వినియోగానికి **(మిగతా 2లో...)**

## కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

హైదరాబాద్,మే 01, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. శ్రమ జీవులతోనే అభివృద్ధి, మానవజాతి పురోగతి సాధ్యమైందన్నారు. దేశ, రాష్ట్రాభివృద్ధిలో కార్మికులది కీలక భాగస్వామ్యమన్నారు. మేడే స్ఫూర్తితో సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని సీఎం తెలిపారు. ఆదర్శవంతమైన కార్మిక, కర్షక, విధానాలు అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర పారిశ్రామిక విధానంతో సంపద సృష్టించడంతో పాటు.. ఉపాధి కల్పన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కార్మికులందరూ సుఖసంతోషాలతో జీవించాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు.



## తెలంగాణలో కొత్తగా 7,754 కరోనా కేసులు



హైదరాబాద్, మే 01, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో కరోనా మహమ్మారి తీవ్రత కొనసాగున్నది. గడిచిన 24 గంటల్లో 7,754 కరోనా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ శనివారం హెల్త్ బులిటెన్‌లో తెలిపింది. తాజాగా నమోదైన కేసులతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 4,43,360కి చేరింది. కొత్తగా 6,542 మంది బాధితులు డిశ్చార్జి అవగా.. ఇప్పటి వరకు 3,62,160 మంది కోలుకున్నారు. మరో 51 మంది మహమ్మారి బారినపడి ప్రాణాలు కోల్పోగా.. మొత్తం మృతుల సంఖ్య 2,312కు చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 78,888 యాక్టివ్ కేసులున్నాయని వైద్య, ఆరోగ్యశాఖ తెలిపింది.రాష్ట్రంలో మరణాల రేటు 0.52శాతంగా ఉందని, రికవరీ రేటు **(మిగతా 2లో...)**



### బీజేపీ నేతలు ఇష్టం వచ్చినట్టు విమర్శిస్తే సహించం- తలసాని

హైదరాబాద్: బీజేపి నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా, మంత్రులపైనా ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ హెచ్చరించారు. బీజేపి అధ్యక్షుడు బండి సంజయ్ ఖండిస్తున్నట్టు చెప్పారు. ఒక బాధ్యత గల ఎంపీగా ఉండి బాధ్యతారహితంగా మాట్లాడ్డం కరెక్ట్ కాదన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే బాల్కసుమన్‌తో **(మిగతా 2లో...)**

## భారత్‌లో కరోనా పరిస్థితులపై ఆంటోనీ ఫౌచీ సూచనలు



న్యూఢిల్లీ, మే 01, ప్రజాపాలన ప్రతినిధి:భారత్‌లో కరోనా రెండో దశ ఉద్ధృతిని కట్టడికి అంతర్జాతీయ స్థాయి అంటువ్యాధుల నివారణ నిపుణుడు, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వైద్య సలహాదారుడు డాక్టర్ ఆంటోనీ ఫౌచీ కీలక సూచనలు చేశారు. వెంటనే దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించడంతో పాటు చైనా తరహాలో అత్యవసర చికిత్సా కేంద్రాలు భారీ ఎత్తున ఏర్పాటు చేయడం, కరోనా పరిస్థితుల సమగ్ర పర్యవేణకు ఓ కేంద్రీకృత వ్యవస్థ ఉండాలంటూ ఫౌచీ మూడు కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ మేరకు ప్రముఖ జాతీయ మీడియా సంస్థ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. కొవిడ్‌పై విజయం సాధించామని భారత్ ముందే ప్రకటించేసిందని ఫౌచీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రస్తుతం భారత్ క్లిష్ట పరిస్థితుల్లో ఉందని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో దేశాన్ని తాత్కాలికంగా షట్‌డౌన్ చేయడం చాలా ముఖ్యమైన అంశమని తెలిపారు. లాక్‌డౌన్ విధించడానికి ఏ దేశమూ ఇష్టపడదని.. కానీ, కొన్ని వారాల పాటు లాక్‌డౌన్ అమలు చేయడం వల్ల పెద్ద సమస్యలేమీ తలెత్తవని తెలిపారు. అందుకు ఆయన చైనాను ఉదాహరణగా చెప్పారు. చైనాలో వైరస్ విజృంభణ ప్రారంభమైన వెంటనే యావత్తు దేశాన్ని షట్‌డౌన్ చేశారని గుర్తుచేశారు. నెలల తరబడి షట్‌డౌన్ విధించాల్సిన అవసరం లేదని.. కొన్ని వారాల పాటు అమలు చేస్తే వ్యాప్తి ఆగిపోతుందని వివరించారు. అలాగే వెంటనే ఆక్సిజన్, ఔషధాలు, పీపీఈ కిట్లు సమకూర్చుకోవాలని సూచించారు.




## ప్రైవేటోళ్ళు దోసుకుంటుండ్రు..!

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో పేషంట్ ను పంపించి నందుకు గాను సంబంధించిన గ్రామీణ వైద్యుడికి పేషెంట్ బిల్లుపై 30% కమీషన్ ఇస్తున్నట్లు సమాచారం.

**రెమ్‌డెసివిర్ ఇస్తున్నారో.. లేదో తెలియదు**

కరోనా చికిత్సలో కీలకంగా ఉన్న రెమ్‌డెసివిర్ ఇంజక్షన్ రోగులకు ఇస్తున్నారో.. లేదో తెలియడంలేదు. వ్యాధి తీవ్రతను బట్టి3నుంచి 5 సార్లు ఇంజెక్షన్లు ఇవ్వాలి. ఒక్క ఇంజక్షన్ కు రూ.3490.ఉండగ రూ. 25000 నుంచి రూ.30000 వేల వరకు తీసుకుంటున్నట్లు సమాచారం. ఐతే ఈ ఇంజెక్షన్ విషయంలో పేషంట్ తాలుకు బందువులకు వైద్యులకు రేటు విషయంలో గొడవలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఐతే మా ఆసుపత్రిలో ఇదే రేటు వీలైతే బయట టికా తెచ్చుకో అనేసరికి ఎంచేయాలో అర్థం కాక ప్రాణాల కంటే డబ్బు ముఖ్యం కాదని సర్దిచెప్పుకుని అడిగినంతా డబ్బులు చెల్లిస్తున్నారు. దీంతో కొవడ్ పేషెంట్ వైద్యం కరీదైపోతుంది.కనీసం 3నుంచి 5లక్షలు చెల్లించనిదే పేషంట్ డిచ్చార్జి కావడం లేదు.

**దోపిడీ లేని వైధ్యసేవలు పోందాలి**

ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగి తను ఏవిధంగా వైద్య సేనలు పొందాడో తెలుసుకునే స్వేచ్ఛ ను ఆసుపత్రి వర్గాలు కల్పించాలి. ఆసుపత్రికి సంబంధించిన వసతులు , వైద్యం ,ముఖ్యమన ఇంజక్షన్ ధరల పట్టిక ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి లో ఏర్పాటు చేయాలి. అందుకు అనుగుణంగా బిల్లు ఇవ్వాలి. కరోనా పేషెంట్ కు అవసరమైన రెమ్‌డెసివిర్ ఇంజక్షన్ లు అందుబాటులో ఉన్న వి ,లేనిదేది పట్టికలో దరతో సహా చూసించాలి. ఇందుకు ప్రభుత్వ జిల్లా వైద్యాధికారి , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులతో సమన్వయం చేసుకుని నిరంతర పర్యవేక్షణ చేయాలి. నిబంధనలు పాటించని ఆసుపత్రులపై ఒత్తిళ్ళకు తలోగ్గకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. అప్పుడే దోపిడీ లేని ప్రైవేటు , కార్పొరేట్ వైద్యం ప్రజలకు అందుతుంది.

## చిక్కుల్లోకి కేసీఆర్..!

(మొదటి పేజీ తరువాయి)

అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలు న్నాయని ఆయన చెప్పారు. వీరిద్దరే ఈటల రాజేందర్‌కు వ్యతిరేకంగా భూకబ్జా ఆరోపణలు చేస్తున్నారని బండి సంజయ్ అన్నారు. మొత్తానికి ఈటలపై వేటు వేయడం ద్వారా అధికార పార్టీ అగ్ర నేతలు విపక్షాలకు ఛాన్స్ ఇచ్చినట్లుగా కనిపిస్తోంది. అంతేకాక, ఈ ఎపిసోడ్ వల్ల చివరికి కేసీఆర్‌కే నష్టం చేకూరే అవకాశం ఉందని పలువురు అభిప్రాయప దుతున్నారు.

## హైదరాబాద్ చేరిన రష్యా వ్యాక్సిన్

(మొదటి పేజీ తరువాయి)

ఏప్రిల్ 12న డీసీజీఐ నుంచి అనుమతి పొందింది. భారత్‌లో ఆమోదం పొందిన మూడో టీకా ఇది. ఇప్పటికే కొవిషీల్డ్, కొవాగ్జిన్ టీకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే.శనివారం నుంచి దేశవ్యాప్తంగా 18 ఏళ్లు పైబడిన వారందరికీ టీకా ఇచ్చేందుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. అయితే, టీకాల కొరత కారణంగా మెజారిటీ రాష్ట్రాలు 18 ఏళ్లు పైబడిన వారికి ఇప్పుడప్పుడే టీకాలు ఇవ్వలేమని ప్రకటించాయి. మరోవైపు దేశవ్యాప్తంగా కరోనా కేసులు ఇంకా భారీ స్థాయిలో నమోదవుతున్నాయి. మహమ్మారి నియంత్రణకు టీకా కార్యక్రమాన్ని వేగవంతం చేయడం ఒక్కటే మార్గమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ తరుణంలో స్పుత్నిక్-వి టీకాలు భారత్ చేరుకోవడం ఊరట కలిగించే అంశం.హో ఇకహోఈ నెలలోనే భారత్‌లో రెడ్డీస్ ల్యాబ్స్ ఈ టీకా ఉత్పత్తి ప్రారంభించనున్నట్లు సమాచారం.

## తెలంగాణలో కొత్తగా 7,754 కరోనా కేసులు

(మొదటి పేజీ తరువాయి)

81.68 శాతంగా ఉందని పేర్కొంది. నిన్న ఒకే రోజు రాష్ట్రంలో 77,930 టెస్టులు చేసినట్లు చెప్పింది. తాజాగా నమోదైన కేసుల్లో అత్యధికంగా జీహెచ్ఎంసీలో 1,507 ఉన్నాయి. ఆ తర్వాత మేడ్చల్ మల్కాజ్‌గిరిలో 630, రంగారెడ్డిలో 554, సంగారెడ్డిలో 325, కరీంనగర్‌లో 281, మహబూబ్‌నగర్‌లో 279, సిద్దిపేటలో 279, నిజామాబాద్‌లో 267, జగిత్యాలలో 255, సూర్యాపేటలో 242, వికారాబాద్‌లో 242, నల్లగొండలో 231, ఖమ్మంలో 230, మంచిర్యాలలో 216, వరంగల్ రూరల్‌లో 208 పాజిటివ్ కేసులు రికార్డయ్యాయని ఆరోగ్యశాఖ వివరించింది.

## బీజేపీ నేతలు ఇష్టం
## వచ్చినట్టు విమర్శిస్తే సహించం- తలసాని

(మొదటి పేజీ తరువాయి)

కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా తలలసాని మాట్లాడుతూ కరోనా విషయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేస్తుందో కేంద్రాన్ని సంజయ్ అడగాలన్నారు. ఒక పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ బండి సంజయ్ చీప్ మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. గాలి మాటలు మాట్లాడ్డం చాలా సులువు. ప్రభుత్వంలో ఉంటే బాధ్యత ఏందో తెలుస్తుందన్నారు. ప్రధాన మంత్రి పై మేం విమర్శలు చేస్తే ప్రపంచ స్థాయిలో ఆయనకే చిన్నచూపు అవుతుందన్నారు. బండి సంజయ్ దగ్గర ఏదైనా ఆధారాలు ఉంటే బయట పెట్టాలని అన్నారు. ఎమ్మెల్యే బాల్కసుమన్ మాట్లాడుఉఏతూ బండి సంజయ్ విలేకరులపైమాట్లాడిన మాటలను ఖండిస్తున్నామని చెప్పారు. సంజయ్ లెక్క మేం కూడా మాట్లాడగలం. కానీ రాజకీయాల్లో ఉన్నప్పుడు కాస్త బాధ్యతతో మాట్లాడలన్నారు. సంజయ్‌ది నోరా తాటిమట్టా అంటూ విమర్శించారు. ప్రజలు ఎవరికి అనుకూలంగా ఉన్నారో నాగార్జున సాగర్ ఫలితాల్లో తేలుతుందన్నారు. సంజయ్‌కి దమ్ముంటే కేంద్రాన్ని ప్రశ్నించాలన్నారు.

## కరోనా వ్యాక్సిన్ లను పెంచండి: ఆనంద్ కృష్ణారెడ్డి

జిన్నారం,మే 01, ప్రజాపాలన ప్రతినిధి:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరైన వసతులు కావాల్సిన వ్యాక్సిన్ ఇవ్వలేక ప్రజలను ఇబ్బందులు పడుతున్నారని బిజెపి సీనియర్ నాయకుడు ఆనంద్ కృష్ణ రెడ్డి అన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం మున్సిపాలిటీ లో అనేక రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి జీవనోపాధి పొందుతున్న కార్మికులు స్థానిక ప్రజలు ఎక్కువ మొత్తంలో ఉన్నారని,కోవిడ్ వ్యాక్సిన్లు కనీసం రోజువారిగా వంద కూడా ఇవ్వలేని దుస్థితి ఏర్పడిందని ఆయన ధ్వజమెత్తారు,అలాగే ఐదు వందల మంది లైన్లో నిలబడితే వందమందికి కూడా వ్యాక్సిన్, మరియు కోవిడ్ టెస్టులు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు.ఇప్పటికైనా హాస్పటల్ సిబ్బంది. అధికారులు పట్టించుకొని బోర్డుపైన కనీస రోజువారీ వివరాలు ప్రజలకు స్పష్టంగా తెలిసే విధంగా రాయాలని ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు. గుమిగూడి ప్రజలు ఎగబడితే కరోనా కేసులు మరింత పెరిగే అవకాశం ఉందని సామాజిక దూరం పాటిస్తూ మాస్కులు శానిటైజర్ తప్పక పాటిస్తూ అధికారుల సూచనల తో ప్రజలు మెలగాలని కోరారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా మే డే వేడుకలు



మంచిర్యల జిల్లా,( ఆసిఫాబాద్,) మే 01, ప్రజాపాలన ప్రతినిధి:కార్మికులు తమ హక్కుల రక్షణకై చికాగో లాంటి ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వాలపై మరో పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ కోరారు. జిల్లా కేంద్రంలో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే జెండా ఎగురవేసి మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను బిజెపి ప్రభుత్వం కాలరావడానికి ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇప్పటికే 44 చట్టాలను 4 కోడలుగా విభజించడం కార్మికుల హక్కులను హరించడమే అని అన్నారు. హక్కుల రక్షణ కోసం కార్మికులు మరో పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్, జిల్లా నాయకులు అంబాల ఓదేలు పాల్గొన్నారు.

ఆర్టీసీలో కార్మికులపై వేధింపు ఆపాలి

ఆర్టీసీలో కార్మికులపై ప్రభుత్వం వేధింపులు ఆపాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఆర్టీసీ కార్మికులతో మే డే జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. ఆర్టీసీలో కార్మికులపై వేధింపులు ఆపాలని, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డ్ వెంటనే అమలు చేయాలని అన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలోని రైల్వే, ఎల్.ఐ.సీ, రక్షణ, బొగ్గుగనులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, కోల్ ఇండియా లాంటి ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటికరణ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ సింగరేణి, ఆర్టీసీలలో రోజురోజుకీ పర్మనెంట్ కార్మికులను తగ్గించి, ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి దివాకర్, భారతి,ఆనంద్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో

జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం భవనం ఆవరణలో ఆ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలకిషన్ మేస్త్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి దూడల అశోక్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు. కమలాకర్ మేస్త్రి, రవి మేస్త్రి, రామచంద్ర మేస్త్రి , అఫ్రోజ్ మేస్త్రి భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీ సంఘం ఆధ్వర్యంలోజిల్లా కేంద్రంలోని సివిల్ సప్లై గోడౌన్ ఆవరణలో ఆ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు కేశవ్, హేమజి, తుకారం, మోహన్, ప్రకాష్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికులు

మిషన్ భగీరథ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణయ్, నాయకులు, లింగయ్య, శంకర్, ప్రణయ్, బాలేష్, దిలీప్, భాస్కర్, అనిల్ పాల్గొన్నారు.

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో పి డి ఎస్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వీరయ్య, రాజన్న, బాబా, పెంటు మహేష్, జమీర్, కుమార్ పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ పై దుష్ప్రచారాన్ని ఖండించిన మద్దెల శివకుమార్

**ధర్మం న్యాయం నీతి నిజాయితీ నిబద్ధతలకు నిలువెత్తు నిదర్శనం మంత్రి ఈటల !**



భద్రాద్రి కొత్తగూడెం, మే 01, ప్రజాపాలన ప్రతినిధి:మంచితనం మానవత్వం జాలి దయ కరుణ అభ్యుదయం ఆదర్శం కలబోసిన గొప్ప వ్యక్తిత్వం గల అసలు సిసలైన ప్రజానాయకుడు ఈటల రాజేందర్ అన్న అని అత్యంత ప్రజాదరణ కలిగిన తెలంగాణ ఉద్యమ నాయకుడు గా నీతిమంతుడుగా అశేష తెలంగాణా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించిన అన్నను ప్రక్కకు నెట్టి వేయాలని సుదీర్ఘకాలంగా కుట్ర జరుగుతున్నదని ఆ కుట్రలో భాగంగానే అన్న భూకబ్జాలు చేశాడని అసత్య ఆరోపణలు చేయడం దుష్ప్రచారం చేయడం ప్రజాస్వామిక వ్యవస్థలో అభ్యుదయ వాదానికి ఆదర్శ వాదానికి గొడ్డలిపెట్టు లాంటిదని భారత రత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మరియు మంత్రి ఈటల రాజేందర్ కు అత్యంత ఆత్మీయ సన్నిహితుడైన కళాశాల మిత్రుడు మద్దెల శివ కుమార్ తీవ్రంగా ఖండించారు.బాల్య దశ నుండే ఈటల రాజేందర్ అన్న అభ్యుదయం ఆదర్శం కలబోసిన దయగల వాడని అన్యాయం అక్రమం ఎదిరించే పోరాటపటిమ గలవాడని ఆపదలో ఉన్న వారికి అభాగ్యులకు నిస్సహాయ జీవులకు నిరంతరం సహాయ సహకారాలు అందించే గొప్ప హృదయం గలవాడని అటువంటి అన్న పై దుష్ప్రచారం చేయడం బురద జల్లడం అన్యాయం ఆటవికం అమానుషం అనాగరికం అని మద్దెల ఖండించారు .అన్న ఈటల కు ఉన్న కొద్దిపాటి ఆస్తులు అయినా తాను తన కుటుంబం చెమటోడ్చి పౌల్ట్రీ ఫార్మ్స్ లో సంపాదించిన దానితోనే కొనుగోలు చేయడం జరిగిందని అంతేగాని రైతుల దగ్గర నుండి భూములు లాక్కునే నీచ సంస్కృతి అన్న ఈటల కు లేదని మద్దెల అన్నారు.తెలంగాణ మలి ఉద్యమంలో 2002 నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ తో అడుగులో అడుగు వేస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లో అన్న ఈటల ఎన్నో త్యాగాలు చేసి ఎంతో మందిని ఆకర్షించిరనీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో బలోపేతం చేసినారని తొలి ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి వర్యులు గా ఇప్పుడు మలి ప్రభుత్వంలో ఆరోగ్య శాఖ మాత్యులు గా కరోనా మహమ్మారి ఉపద్రవం లో కూడా అలుపెరుగని కార్మికుడిగా సుఖ మెరుగని శ్రామికుడి గా అనునిత్యం 24గంటలు ప్రజల ఆరోగ్యం కోసం కరోనా మహమ్మారి నీ అంతమొందించడం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విశేష కృషి చేశారని మద్దెల ఈ సందర్భంగా గుర్తు చేశారు.

అటువంటి మార్గదర్శకుడు ఆదర్శప్రాయుడైన బడుగు బలహీన వర్గాలకు చెందిన అన్న ఈటల పై ఈ విధంగా నీచమైన కుట్రలు పన్ని దుష్ప్రచారాలు చేసేవారు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని భవిష్యత్తులో వారు భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుందని మద్దెల ఈ [illegible] హెచ్చరించారు.వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లుగా మోహిని భస్మాసుర ఘట్టంలో భస్మాసురుడు తన చేతులు తన నెత్తి మీద పెట్టుకొని మాడి మసి అయిపోయినట్లుగా కుట్రదారుల కు కూడా అదే గతి పడుతుందని మద్దెల జోస్యం చెప్పారు.అన్న కు అన్యాయం చేయాలని చూస్తే మాత్రం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉవ్వెత్తున ఎగిసిపడే ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అవుతారని మద్దెల హెచ్చరించారు.ఈటల రాజేందర్ అన్న జీవితం తెరిచిన పుస్తకం అని అందులోని అన్ని పేజీలు తెలంగాణ ప్రజలందరికీ అవగతమే నని మద్దెల అన్నారు.నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు.అన్న ఈటల రాజేందర్ నికార్సయిన నిప్పులాంట వాడని నిప్పు కు మలినం అంటదు చెదలు పట్టదని కానీ ఆ నిప్పును ముట్టుకున్న వాడు మాడి మసై పోతారని ఈ సందర్భంగా మద్దెల అన్నారుఅన్న ఈటల పై జరుగుతున్న కుట్రలను కుతంత్రాలను దుష్ప్రచారాన్ని ఖండించిన వారిలో మద్దెల తో బాటు హైదరాబాద్ నుండి జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు ప్రముఖ అంబేద్కరిస్ట్ లిగొల్లపల్లి దయానంద్ రావు జాతీయ కార్మిక వర్గాల సమైక్య అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కాన్ఫెడరేషన్ అధ్యక్షులు మహేశ్వర రాజు తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోకల కిరణ్ మాదిగ ప్రముఖ న్యాయవాదులు మద్దెల ప్రశాంత్ ప్రేమ్జీ శృతిలయ ఆర్ట్స్ అకాడమీ అధినేత మరియు రిటైర్డ్ ప్రభుత్వ అధికారిని శ్రీమతి ఆమని ఆదర్శ ఫౌండేషన్ అధ్యక్షులు సమాజ సేవకులు కుసుమ భోగరాజు లతోపాటు భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు గౌరవాధ్యక్షులు కూసపాటి శ్రీనివాస్ సబ్బవరపు మధుసూదన్ చిన్ని గౌరవ సలహాదారులు కలవల చంద్రశేఖర్ సింగరేణి ఏరియా లైవ్ సన్ ఆఫీసర్ చంద్రగిరి గోపీచంద్ అర్ కోలపూడి ధర్మరాజు ప్రముఖ న్యాయవాది అభ్యుదయవాది అబ్దుల్ రజాక్ జిల్లా ఉపాధ్యక్షులు అంతోటి పాల్ బొమ్మిడి మల్లికార్జున్ పొన్నెకంటి సంజీవ రాజు ఉప సర్పంచ్ దుర్గేశ్ ప్రముఖ కళాకారులు సింగర్ ఆఫ్ సింగరేణి మరియు అపర బాలు అల్లి శంకర్ ప్రముఖ సంగీత దర్శకులు మారపాక కృష్ణస్వామి ప్రముఖ సినీ నటులుటి ధనరాజ్ లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు లావుడియా సత్యనారాయణ మూడు బాలు బీసీ నాయకులు కుడిక్యాల సమ్మయ్య పి సురేందర్ తెలంగాణ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ పట్టణ అధ్యక్షులు నాగేందర్ బుస్సీ దేవయ్య అంతోటి రాజు రఘురాం ముస్లిం మైనార్టీ నాయకులు తోత పాష యాకూబ్ క్రిస్టియన్ నేతలు పాస్టర్ సాల్మన్ పాస్టర్ రవి పాల్ పాస్టర్ మహేష్ జోసెఫ్ స్టీవెన్ అబ్రహం లతోపాటు దళిత మహిళా నాయకురాళ్లు బడికల పుష్పలత నక్క సృజన జోగు రమాదేవి కో దురుపాక మీనాక్షి కృపా వేణి చంద్రకళ తదితరులు ఉన్నారు.

# పింక్ మీడియా ఖబర్దార్...:జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు



సిద్దిపేట జిల్లా: మే01, (కోహెడ మండలం) చెరువు భూమిని కబ్జా చేస్తున్నా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి , పేదల భూముల్ని గుంజు కుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరిస్తున్న మంత్రి మల్లారెడ్డి, మంత్రి పువ్వాడ ఇంకా ఎంతో మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న వీళ్ళందరి అక్రమాలు మన దొర కేసీఆర్ కు కనపడటం లేదా?ఎంతో మంది ఎమ్మెల్యేల భూకబ్జా ఆరోపణలు వస్తున్న కనీసం మీ అధికారిక ఛానల్ టీ న్యూస్ లో ఒక్కరోజైనా న్యూస్ ప్రసారం చేశారా ? మరి ఇప్పుడే ఈ రోజే నాగార్జునసాగర్ మరియు మున్సిపల్ ఎలక్షన్స్ అయిపోయిన మరుక్షణం మీ పింక్ మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్నారు అంటే ఏంటి అర్థం ఏ ఒక్క బాధితులు ఏ రోజు మీడియా ముందుకు రాని వారు ఇన్ని సంవత్సరాల తర్వాత హఠాత్తుగా ఇంతమంది ఇన్ని మీడియా ఛానళ్లకు వచ్చారు. అంటే ఏంటి అర్థం పైగా ఆరోపణలపై మంత్రి వివరణ తీసుకోకుండా పనిగట్టుకొని ఈటల రాజేందర్ మీద దుమ్మెత్తి పోయడానికి ఇన్ని పింక్ ఛానల్ లో ఎలక్షన్ అయిపోయిన వెంటనే వచ్చార అంటేనే పథకం ప్రకారం అని అర్థం అవుతుంది.ఈ మాత్రం లాజిక్ ఎలా మిస్సయ్యారు.కేసీఆర్ ఈటెల రాజేందర్ ను పార్టీ నుంచి బయటకు పంపాలనే కుట్రకు పాల్పడడం సిగ్గుచేటని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుల పిడిశెట్టి రాజు విమర్శించారు.టిఆర్ఎస్ పార్టీ పెట్టిన నాటి నుండి ఫౌండర్ గా మొదటి నుంచి వెన్నంటి ఉండి, తెలంగాణ ఉద్యమంలో మొదటి వరుసలో నిలుచున్న తెలంగాణ రాష్ట్ర సాధన లో ముఖ్య భూమిక పోషించిన ఈటల రాజేందర్ ను ఇబ్బంది పెట్టడం చాలా బాధాకరమని గతం ఇలాగే తెలంగాణ ఉద్యమంలో పీడీ యాక్ట్ కు గురైన డా! చెరుకు సుధాకర్ గారిపై కుట్రలు చేసి బయటకు పంపారు కేవలం పార్టీలో తెలంగాణ రాష్ట్రం లో ప్రజలలో మంచి పేరు వస్తుండడం జీర్ణించుకోలేని కెసిఆర్ తన కొడుకు కేటీఆర్ కు అడ్డం వస్తాడనే ఈ రకమైన నాటకాన్ని మీడియాలో ప్రసారం చేసి చూపడం చాలా దుర్మార్గమని ఇది దళిత బడుగు బలహీన వర్గాల పట్ల ఇది కేసిఆర్ చేస్తున్న కుట్ర అని రాజు మండిపడ్డారు. మొదటి నుంచి మన దొరకు దళిత బడుగు బలహీన వర్గాల పట్ల ఈ రకంగా ప్రవర్తించడం అవమానించడం కొత్తేమి కాదని మొదటి నుంచి జరుగుతుందని దళిత బలహీన వర్గాలు మరొకసారి దొర కుట్రలకు బలై పోతున్నారని రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మొత్తం దళిత బలహీన వర్గాలు ఏకం కావాల్సిన సమయం సందర్భం ఆసన్నమైందని కేసీఆర్ కుట్రలను తిప్పికొట్టాలని ఏ రకమైన తప్పు చేయకున్నా పదే పదే పనిగట్టుకుని విషం చిమ్ముతున్న విషపు నాగుల కు ఎదురొడ్డి నిలబడుతు ధర్మం పక్షాన నీతి నిజాయితీతో నిలుచున్న మన బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని దొర దగ్గర తాకట్టు పెట్టకుండా నిలబడుతున్న బీసీల బిడ్డ ఈటల రాజేందర్ కు అన్ని ప్రజా సంఘాలు అండగా నిలవాలని పిడిశెట్టి రాజు పిలుపునిచ్చారు.ఏ రకమైన విచారణ లేకుండా దళిత బలహీన వర్గాల పట్ల వెంటనే నిర్ణయాలు తీసుకుంటున్న కేసీఆర్ మీకు చిత్తశుద్ధి ఉంటే మీ అధికార పార్టీ ఎమ్మెల్యేలు మంత్రుల ఆస్తులపై విచారణ చేపట్టి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని లేనిచో దళిత బలహీన వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదని భవిష్యత్తులో మీ పార్టీని మీ పింక్ ఛానల్ ని ఇదే దళిత బహుజనులు త్వరలో ఏదో ఒక రోజు ఏకమై నిన్ను నీ పార్టీ ని బొంద పెట్టడం ఖాయమని నాయకులు కేసీఆర్ పై మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మంద మల్లేశం, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు వేల్పుల శంకర్, పొన్నాల శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం:బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

మేడిపల్లి, మే1(ప్రజాపాలన ప్రతినిధి) :దేశ,రాష్ట్ర అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని చిల్కానగర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని సర్వేఆఫ్ ఇండియా ఆటో స్టాండ్ ఆవరణలో మరియు ఉప్పల్ చౌరస్తాలోని బాల ఆంజనేయ స్వామి ఆవరణలో నిర్వహించిన మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ మాట్లాడుతూ కారోనా సమయంలో మున్సిపల్ కార్మికులు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆటో అసోసియేషన్ సభ్యులు బాలు, శ్రీనాధ్, జంగయ్య, అశోక్,రాంరెడ్డి, నర్సింగ్, చంద్రయ్య మరియు టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొకొండ జగన్, మాస శేఖర్,బింగి శ్రీనివాస్, శ్రీకాంత్,బాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాస్కులు పంపిణీ



మధిర మే 01, ప్రజాపాలన ప్రతినిధి: మధిర శాసన సభ్యులు %జూ్రా% నాయంకులు మల్లు భట్టి విక్రమార్క గారి అదేశంతో మధిర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ప్రజలు కు కరోనా వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ మాస్కు లు పంపిణీ చేయటం జరిగింది..ప్రజలు అందరు తప్పని సరిగా మాస్క్ ధరించాలి అని అలాగే సామాజిక దూరం పాటించాలి అని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంసెట్టి కిశోర్, %ంఎ% సెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షైక్ జహంగీర్,గాంధీ పదం మండల అధ్యక్షులు బోడెపుడి గోపినాథ్ మాజీ సర్పంచ్ ముచ్చ వెంకయ్య బాబు,కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అలీ, జింకల కోటేశ్వరరావు, నర్సింహారావు,మైలవరపు చక్రి, కోటేశ్వరరావు, మొదలగువారు పాల్గొన్నారు,

## మానవత్వం చాటుకున్న ఏరియా ఆసుపత్రి వైద్యులు



ప్రజాపాలన, క్యాతనపల్లి, 1 మే :మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి కార్మికులకు కుటుంబ సభ్యులకు సేవలందిస్తూనే ఆసుపత్రిలో కోవిడ్ వైద్యాన్ని అందించడంలో ముందుంటుంది. గుండెపోటుతో మరణించిన వ్యక్తికి ఆసుపత్రిలో విధులు నిర్వహించే వైద్యులు అన్ని వారై అంత్యక్రియలు నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే శుక్రవారం కోవిడ్ వైద్యానంతరం శ్రీరాంపూర్ ఏరియా గెస్ట్ హౌజ్ విశ్రాంత క్లర్క్ రఘు మృతితో కుటుంబ సభ్యులు విదేశాల్లో ఉండడం వల్ల వైద్యులు రాజారమేష్, రామ్మోహన్, వెంకటేష్ లు పురపాలక సిబ్బంది సహాయంతో అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ అంత్యక్రియల్లో వార్డు బాయ్ లు ప్రశాంత్, గణపతి, కళ్యాణ్, ఎక్సే టెక్నీషియన్ గోపి, స్కావేంజర్ రాజులు పాల్గొన్నారు.

## మంత్రి ఈటల రాజేందర్ పై కేసీఆర్ దారుణమైన కుట్ర

**బీసీ నేత ముసిపట్ల లక్ష్మీ నారాయణ విద్యార్థి నేత జాజాల రమేష్**

జగిత్యాల, మే 01 (ప్రజాపాలన ప్రతినిధి): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఈటల రాజేందర్ తో ఎలాంటి విచారణలేకుండా భూకబ్జా ఆరోపణలతో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పదవి నుండి తొలగించడం చాలా బాధాకరమని, రాజేందర్ కరోన కష్టకాలంలో ఎంతో మందికి సేవాలందించారని బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాజాల రమేష్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన గొప్ప నాయంకుడని, ప్రజల ఆదరాభిమానాలు పొందిన బీసీ నేత రాజేందర్ పై ప్లాన్ ప్రకారమే భూ కబ్జా ఆరోపణలు చేసినట్లు అనిపిస్తుందని, కుట్ర పూరితంగా వ్యవహరించడం దారుణమని, తెలంగాణ రాష్ట్ర మంత్రుల అందరి ఆస్తులపై కేసీఆర్ బంధువుల ఆస్తులు భూకబ్జాలపై కూడా విచారణ చేయించాలని అన్నారు. కేవలం బీసీ నేతపై మాత్రమే కక్ష్య పూరితంగా వ్యవహరించడం సరికాదన్నారు. నాడు దళితబహుజన ఉపముఖ్యమంత్రి రాజయ్యను, చెరుకు సుధాకర్, నేడు బీసీ బడుగు బలహీన వర్గాల బిడ్డ ఈటెల పై తప్పుడు ఆరోపణలు సృష్టించడం శోచనీయమన్నారు.చెరువు భూమిని కబ్జా చేస్తున్నా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి , పేదల భూముల్ని గుంజు కుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరిస్తున్న మంత్రి మల్లారెడ్డి, మంత్రి పువ్వాడ ఇంకా ఎంతో మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఆరోపణలు ఎదుర్కొంటున్న వీళ్ళందరి అక్రమాలు మన దొర కేసీఆర్ కు కనపడటం లేదా? అని వారు ప్రశ్నించారు. పదవుల విషయంలో తన కొడుకు కేటీఆర్ కు అడ్డం వస్తారని అభియోగాల నాటకం దుర్మార్గమని విమర్శించారు.

# కరోనా బారినపడిన వారందరూ ధైర్యంగా ఉండాలి:మంత్రి



బాలపూర్, మే 01, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజాప్రతినిధులు ప్రజల్లో ఉండి, ప్రజలకు భరోసా కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తోపాటు కార్పొరేషన్ ల మేయర్లు, డిప్యూటీ మేయర్లు, జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి, మెడికల్ అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీసులు, కార్పొరేటర్ లతో కలిసి శనివారం నాడు కొవిడ్ కేర్ సెంటర్స్ గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. కోవిడ్ 19 సెకండ్ వేవ్ పై అనంతరం మంత్రి మాట్లాడుతూ..... ప్రజలకు ఏ ఆపద వచ్చిన వెంటనే స్పందించాలన్నారు. ఆ ఆ డివిజన్ లోని కార్పొరేటర్ లు అలెర్ట్ గా ఉండి సేవ చేయాలని,ప్రజలకు అండగా ఉండాలన్నారు.కరోనా భారిన పడిన వారు ధైర్యంగా ఉండాలన్నారు.హెూం ఐసోలేషన్ లో ఉండిన వారికి కిట్ లు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. బాలాపూర్ మండలం లో 30 బెడ్స్ తో కోవిడ్ కేర్ సెంటర్ ను పహడి షరీఫ్ లోని ప్రీమియర్ ప్యాలెస్ ఫంక్షన్ హల్ లో అన్ని వసతులతో పాటు కొవిడ్ కేర్ సెంటర్స్ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మహేశ్వరం లో 25 బెడ్స్ తో,రాజేంద్రనగర్ శివారంపల్లి లో 25 బెడ్స్ తో,షాద్ నగర్ లో 50 బెడ్స్ తో,కొండాపూర్ ఏరియా ఆస్పత్రి లో 100 బెడ్స్ తో,చేవెళ్ళ లో 25 బెడ్స్ తో,కోవిడ్ కేర్ సెంటర్ లు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎక్కడ అయిన కోవిడ్ కు ఒకటే మందులుఉంటాయని అన్నారు,వనస్థలిపురం ఏరియా ఆస్పత్రి లో 100 బెడ్స్ ఉంటే అందులో 30 వరకు ఆక్సిజన్ బెడ్స్ లు కూడా అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. వివిధ డివిజన్ లలో శానిటేషన్ చేయాలని సూచించారు. కోవిడ్ వ్యాక్సిన్ దగ్గర గాని, కోవిడ్ టెస్టుల దగ్గర గాని ఎలాంటి రికమెండేషన్ జరగకుండా చూసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది లకు చెప్పారు. మేయర్ చిగురుంత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ.... బడంగ్ పేట్ కార్పొరేషన్ ప్రజలందరికీ కోవిడ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ... ప్రతి డివిజన్లో శానిటేషన్ పిచికారి చేపిస్తూ, వారికి జాగ్రత్తలు బోధిస్తున్న ట్ల ఆయన అన్నారు.మీర్ పేట్ మేయర్, డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, మంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు కరోనా జాగ్రత్తలు తో పాటు నియమ నిబంధనలు పాటిస్తూ ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మేయర్ చిగురుంత పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, మీర్ పేట్ కార్పొరేషన్ మేయర్ దుర్గ దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి, మెడికల్ సిబ్బంది డాక్టర్ శ్రీనివాస్, మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సిఐ మహేందర్ రెడ్డి, మీర్ పేట్ కమిషనర్ బి. సుమన్ రావు, బడంగ్ పేట్ డి ఇ అశోక్ రెడ్డి, కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, అధ్యక్షురాలు సిద్ధాల లావణ్య బీరప్ప, టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల నిప్పు..!:కేసీఆర్ పై మండిపడ్డ ముదిరాజ్ మహాసభ



బెల్లంపల్లి మే 1 ప్రజా పాలన ప్రతినిధి:ఈటల రాజేందర్ తెలంగాణ ఉద్యమ కారుడని ఉద్యమ కాలం నుండి తన డబ్బులను ఉద్యమాలకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిండే కానీ ఉద్యమాల నుండి కానీ ప్రభుత్వం ఏ ర్పడ్డాక కానీ డబ్బులు సమకూర్చుకోలేదని అతను నిప్పు లాంటి వాడని నిప్పు తో పెట్టుకుంటే కేసీఆర్ మాడి పోయాడని ముదిరాజ్ మహాసభ బెల్లంపల్లి పట్టణం నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటనలో అన్నారు. ఈటల రాజేందర్ నిజంగానే భూకబ్జాలకు పాల్పడినట్లు అయితే ఇంతవరకు ఎందుకు చర్య తీసుకోలేదు అతనిపై విచారణ ఎందుకు చేపట్టలేదని వారన్నారు, మున్సిపల్ ఎన్నికలు అయినాక ఇవన్నీ మీకు గుర్తుకు వచ్చాయ మీరు ఆడించినట్లు ఆడడానికి ఈటల రాజేందర్ ఎవరి చేతిలో కీలుబొమ్మ కాదని తన వెనకాల రాష్ట్రంలో ఉన్న బీసీలు, దళితులు, మహిళలు, ఉద్యోగులు, వేదావులు, విద్యార్థులు, ఎంతోమంది ఉన్నారని. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని ధారపోసిన నీతి నిజాయితీ గల నాయకుడని ఈటల రాజేందర్ ఆయన ఆర్థికంగా ఉద్యమం కోసం టిఆర్ఎస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేశారని అలాంటి వారిని విస్మరించి ఉద్యమకాలంలో కెసిఆర్ ను తంతం, చంపుతాము అన్న ఉద్యమ ద్రోహులను చేరదీసి నీతి నిజాయితీ గల ఉద్యమకారులను బయటకు పంపుతూ తనకు తానే గోయి తవ్వుకుంటున్నాడని కొద్దిరోజుల్లో కెసిఆర్ తగిన ఫలితం అనుభవించక తప్పదని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు దండ బోయిన భాస్కర్, ముదిరాజ్ నాయకులు చింతల రమేష్, సూరం బానేష్, తాళ్ల కృష్ణమోహన్, రేగుల వెంకన్న, పోలు శ్రీనివాస్, అలవేన సంపత్, పల్లె మోహన్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

# బ్రిడ్జిని ప్రారంభించిన ప్రభుత్వ విప్



ప్రజాపాలన, క్యాతనపల్లి, 1 మే 2021 : బొక్కలగుట్ట గ్రామస్తుల దశాబ్ద కాలపు బ్రిడ్జ్, చెక్ డ్యాం కళను ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బొక్కల గుట్ట ప్రజలు విద్య, ఆరోగ్య, వ్యాపార రంగాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులకు గురౌతున్నారని తెలియడంతో 3 కోట్ల 86 లక్షలతో ఏర్పాటు చేసిన బ్రిడ్జి, రోడ్డును ప్రారంభించడం జరిగిందని అన్నారు.

పూర్తి కాని చెక్ డ్యాం :

బొక్కల గుట్ట వద్ద ఏర్పాటు చేసిన బ్రిడ్జి పనులలో భాగంగా చెక్ డ్యాం, రోడ్డుకు ఇరువైపుల ఏర్పాటు చేయాల్సిన పనులు పూర్తి కాకపోవడం పట్ల అధికార పార్టీ నాయకులు చెవులు కొరుక్కోవడం కొసమెరుపు.

భూమి లాక్కున్నారు న్యాయం చేయండి :

బ్రిడ్జి ఏర్పాటు కోసం సామల సత్తయ్యకు చెందిన తిమ్మాపూర్ శివారు 160 సర్వే నెంబర్లో 30 గుంటల భూమి ఉండగా 6 గుంటల భూమిని సర్పంచ్, బొలిశెట్టి కనకయ్య ఆక్రమించినట్లు ఆరోపించాడు. కలెక్టర్ కు , సిపికి పిర్యాదు చేయడంతో పాటు హైకోర్టులో కేసు వేసినట్లు తెలియజేశాడు. ఎమ్మెల్యే బాల్క సుమన్ స్పందించి తగిన న్యాయం చేయాలని వేడుకున్నాడు. బొలిశెట్టి కనకయ్యను వివరణ అడగగా బ్రిడ్జి ఏర్పాటులో వారి భూమి పోయిన మాట వాస్తవమేనని, అందుకు గాను నష్ట పరిహారం చెల్లిస్తామని, హైకోర్టులో వకీలు ద్వారా విన్నవించుకున్నట్లు తెలియజేశారు.

గ్రామంలో వెల్లువెత్తుతున్న నిరసన :

బ్రిడ్జి ఏర్పాటులో అధికార పార్టీ నాయకుడు కాంట్రాక్టరుతో కుమ్మక్కై బ్రిడ్జి మార్గాన్ని మార్చడం వల్ల ఓ వ్యక్తి భూమి కోల్పోవడంతో పాటు నాయకుడు కాంట్రాక్టర్ వద్ద నుండి భారీగా ముడుపులు అందుకున్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు పట్టణ ఎస్సై శివకుమార్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు ప్రారంభించిన విప్ :

ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ క్యాతనపల్లి పురపాలక సంఘంలో ఒక కోటి పైచిలుకుతో కొనుగోలు చేసిన ట్రాక్టర్, వాటర్ ట్యాంకర్, చెత్త ట్రాలీ వాహనాలను ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఏడుగురు లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ముస్లిం మైనార్టీలకు చెందిన పలువురికి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, నాయంకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా 135 వ మేడే



మంచిర్యల జిల్లా ప్రతినిధి, (ఆసిఫాబాద్ ) ఏప్రిల్ 01, ప్రజాపాలన :జిల్లా కేంద్రానికి పక్కనే ఉన్న ఖిరిడి గ్రామంలో 135 వ మే డే వేడుకలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు శనివారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దినకరన్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కనుమరుగు చేస్తుందని, కార్మిక చట్టాలను మార్చి కార్మికులకు ఉపయోగం లేకుండా 44 కార్మిక చట్టాలు, 4 కూడళ్ళగా విభజిస్తుందని, కార్మిక హక్కుల పై దాడిని కొనసాగిస్తుందని, పూర్తిగా ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న అన్నారు. దేశవ్యాప్తంగా కరోనా విలయతాండవం చేస్తున్న, ఇలాంటి పరిస్థితులలో భయభ్రాంతులకు కార్మికులు డ్యూటీలు చేస్తున్నప్పటికీ కనీసం శాని టైజర్ ,మాస్కులు, ఇచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. సీప్పులకు సంబంధించిన బూట్లు టోపీలు కూడా లేని పరిస్థితి ఉందని, ఇలాంటి పరిస్థితులలో యజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి వస్తుందని, పనులు చేయించుకుంటూ శ్రమ దోపిడీకి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల సేఫ్టీ సంబంధించిన పరికరాలను తక్షణమే అందించాలని, కరోనా ను అరికట్టేందుకు శానిటైజర్, మాస్కులు, కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు. మేడే వారసత్వాన్ని కొనసాగించుకుందాం ఉద్యోగ భద్రత కార్మిక హక్కుల పరిరక్షణ కై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల కార్తీక్, నాయకులు దుర్గం వాసుదేవ్, వెంకటేష్. తిరుపతి, ప్రసాద్, వాసుదేవ్, కార్మికులు దివాకర్, కిరణ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 02, మే 2021

# హక్కులకే దిక్కులేదు, మే డే ఎక్కడ?

నెలకు 18 వేల రూపాయల జీతం సంపాదించేవాడు మాత్రమే కార్మికుడు అని కొత్త నిర్వచనం. అంతేకాదు ఏ ఉద్యోగి అయినా సూపర్ వైజరీ పనిచేస్తే అతన్ని కార్మికుడు అనడానికి ఎంతమాత్రం వీల్లేదు. గిగ్ వర్కర్ అంటే యజమాని-ఉద్యోగి సంబంధం లేకుండా పనిచేసేవాడని మరొక నిర్వచనం. వీరుగాక ప్లాట్ ఫాం వర్కర్లు అని ఉంటారు. వీరికి కూడా యజమానితో ఏ సంబంధం, ఒప్పందం ఉండదు. ఇటువంటి వారిని ఎంతమందినైనా నియమించుకోవచ్చు. వీరికి ఏ హక్కులూ ఉండవు. లక్షలాది కార్మికుల హక్కులు హననం చేయడానికి ఈ నిర్వచనాలు చాలవా? నేడే మేడే. మనమంతా అంతర్రాష్ట్రీయ శ్రామిక దివస్, కామ్ గార్ దిన్ (హిందీ), కామ్ గార్ దివస్ (మరాఠీ), ఉజైపలర్ నాళ్ (తమిళం) కార్మికదినోత్సవం అనీ అంటూ, ప్రపంచ కార్మికులారా ఏకం కండి అంటూ నినదించి పండుగ చేసుకునే సెలవు దినం. కార్మికుల విజయానికి ప్రతీకగా ఎర్రజెండా ఎగరవేసుకుంటారు. రోజుకు ఎనిమిది గంటలు పాటు పనీ, ఇంకో 8 గంటలు విశ్రాంతి, రోజులో మిగిలిన మరో 8 గంటలు వినోదాలు విద్యకోసం కేటాయించాలనే డిమాండ్ తో కార్మికులు ఉద్యమించి, జయించి పండుగ చేసుకున్న రోజు మే డే.21 ఏప్రిల్ 1856లో ఆస్ట్రేలియా మెల్బోర్న్ లోని విక్టోరియాలో ఎనిమిదిగంటల దినం కోసం కార్మికులు ఉద్యమించారు. ఒకటో తేదీన సకల కార్మికుల సమ్మె జరిగింది. ఎవరో కుట్రదారు బాంబు వేసారు. పోలీసులు కార్మికులమీద కాల్పులుజరిపితే 38 మంది పౌరులు ఏడుగురు పోలీసులు చనిపోయారు. 115 మంది జనం, 60 మంది పోలీసులు గాయపడ్డారు. వందలాది కార్మికులను నేరగాళ్లన్నారు. అరెస్టు చేసారు. నలుగురికి ఉరిశిక్ష విధించి చంపేశారు. అయిదోతేదీన మళ్లీ కాల్పులు జరిగాయి. ఓ బడి పిల్లవాడితో సహా ఏడుగురు బలయ్యారు. కార్మికుల శ్రమను 8 గంటలకు పరిమితం చేయాలనే వారు అడిగింది. ఎంత దారుణం? ఇన్ని ప్రాణ త్యాగాలతో సాధించిన 8 గంటల పనిరోజు మనదేశంలో ఉంటుందా ఉండదా? ఈ అంతర్జాతీయ కార్మిక హక్కును అయోమయంలో పడేసే గందరగోళ కోడ్ లు నాలుగు తెరిపారజూస్తూ ఉంటే భారతదేశ కార్మికులు తమ మేడే ఉత్సవాల్లో ఉత్సాహాన్ని వెతుక్కోవలసి వస్తున్నది.మొన్న మన తొలిదశ కరోనా ఘోరకలిలో కర్షకులకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు ఇచ్చేయడంతో ఓ పనై పోయింది. వారు పండించిన పంటలు ఎక్కడైనా అమ్ముకోవచ్చు. ఎవరైనా లాభ పడవచ్చు. ఇక కార్మికుల పని. అందుకని నాలుగు కోడ్లు రూపొందించారు. ఒక కోడ్ను 2019లో, మరో మూడు కోడ్లను 2020 సెప్టెంబర్లో పార్లమెంట్ మౌనంగా ఆమోదించింది. విచిత్రం ఏమంటే కర్షకుల వ్యతిరేక బిల్లుల మీద ఓటింగ్ పెట్టమంటే పెట్టలేదని ప్రతిపక్షాల వారు వాకౌట్ చేశారు. సరిగ్గా అదే సమయంలో అడ్డుకునే వాడెవడు అన్నట్టు కార్మిక వ్యతిరేక చట్టాలను పెట్టి ఆమోదింపజేసుకునే తంతు ముగించింది ఎన్ డిఏ సర్కార్. ఈ కార్మిక వ్యతిరేక కోడ్ లను లేబర్ కోడ్ అంటున్నారు. సామాజిక భద్రతా స్మృతి 2020, పారిశ్రామిక సంబంధాల స్మృతి, 2020, వేతనాల స్మృతి 2019, పనిచేసే చోట భద్రత, ఆరోగ్యం పని తీరు స్మృతి 2020 అని అందంగా పిలిచినప్పటికీ ఇవి నిజానికి ఫ్యాక్టరీలు కంపెనీల అనుకూల కోడ్లు అనడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. నిజానికి కర్షక చట్టాల వలెనే ఈ కోడ్ ల పేర్లు చదువుతూ ఉంటే ఆహా కార్మికుల మీద పాలకులకెంత ప్రేమ అని మనం భ్రమిస్తాం.కార్మికుల భద్రత, పనితీరు స్మృతి ప్రకారం రోజుకు 12 గంటలదాకా పనిచేయించుకునే స్వేచ్ఛను, వెసులుబాటును పారిశ్రామికవేత్తలకు కల్పించారు. 2020 నవంబర్లో కేంద్రం ప్రకటించిన రూల్స్లో చాలా స్పష్టంగా రోజుకు 9 గంటలు దాటవచ్చునీ, 12 గంటలదాకా వెళ్లవచ్చని పేర్కొన్నారు. వారంలో 48 గంటలు పనిచేయించుకోవాలని, అయిదురోజుల్లోనో లేదా ఆరురోజుల్లోనో మొత్తం పని తీసుకోవచ్చునని, ఒక రోజు విరామం ఇవ్వాలని అంటున్నారు. ఈ వైరుధ్యాల మీద విమర్శలు చెలరేగితే నేతలు ఇదొక తప్పుడు అభిప్రాయమనీ, 8 గంటలకే పనివేళలను పరిమితం చేస్తామని పరోక్షంగా హామీ ఇస్తున్నారు. సాధికారికంగా చెప్పడం లేదు. ఎనిమిదిగంటల గందరగోళం ఒక చిన్న మచ్చుతునక మాత్రమే. కార్మిక హక్కులన్నింటినీ చిక్కుల్లో పడేసే నియమాలు బోలెడు ఈ స్మృతులలో ఉన్నాయి. కేంద్రంలో 44 చట్టాలు, రాష్ట్రాల్లో డజన్లకొద్దీ ఉన్న చట్టాలన్నీ చుట్ట చుట్టి ఈ నాలుగు కోడ్ లు తేవడం గొప్ప సంస్కరణ. ఎంతమందిని సంప్రదించారో తెలియదు. రూల్స్ రాయడానికి కార్మిక సంఘాలను 2021 జనవరిలో పిలిచామని కార్మిక శాఖ వారు చెప్పారు. కాని పది ప్రధాన కార్మిక సంఘాలు దీన్ని బహిష్కరించాయి. అందులో బిజెపి వారి హిందూ మజ్దూర్ సంఘ్ కూడా ఉంది. ఈ సంప్రదింపులు ఓ పెద్ద ప్రహసనం అన్నారు వారు. రూల్స్ నమూనాను సంప్రదింపులకు పెట్టినపుడు వేలాది అభ్యంతరాలు తెలియజేశామని. ఒక్కటి కూడా పరిశీలించలేదని కార్మిక నాయకులు అన్నారు. పార్లమెంటులో చర్చేలేదు. చట్టాలు తెచ్చేముందు త్రైపాక్షిక చర్చలు లేవు. మీడియాలో ఎంత సేపటికీ పారిశ్రామిక అభివృద్ధికోసం ఎంతో భక్తితో యాంకర్లు చర్చిస్తూ ఉంటే ప్రభుత్వం వారు ఆసక్తిగా అనుసరించినట్టు కనిపిస్తుంది. కార్మిక హక్కులను గుండుగుత్తగా హననం చేసే ఈ స్మృతుల వెనక పారదర్శకత ఇంత ఘనంగా ఉంది. ఇందులో సర్కార్ వారి కొన్ని నిర్వచనాలు చదివితే కార్మికుల హక్కులు ఎంత అనిర్వచనీయమైన ఘోరస్థితిలో ఉంటాయో తెలుస్తుంది. నెలకు 18 వేల రూపాయల జీతం సంపాదించేవాడు మాత్రమే కార్మికుడు అని కొత్త నిర్వచనం. అంతేకాదు ఏ ఉద్యోగి అయినా సూపర్ వైజరీ పనిచేస్తే అతన్ని కార్మికుడు అనడానికి ఎంతమాత్రం వీల్లేదు. గిగ్ వర్కర్ అంటే యజమాని-ఉద్యోగి సంబంధం లేకుండా పనిచేసేవాడని మరొక నిర్వచనం. వీరుగాక ప్లాట్ ఫాం వర్కర్లు అని ఉంటారు. వీరికి కూడా యజమానితో ఏసంబంధం, ఒప్పందం ఉండదు. ఇటువంటి వారిని ఎంతమందినైనా నియమించుకోవచ్చు. వీరికి ఏ హక్కులూ ఉండవు. లక్షలాది కార్మికుల హక్కులు హననం చేయడానికి ఈ నిర్వచనాలుచాలవా? నిర్ణీత కాల కార్మికులనే మరొక జాతిని కూడ సృష్టించారు. వారికి శాశ్వత (ఈ మాట సరికాదు) కార్మికులకు ఇచ్చేజీతంతోసమానంగా జీతం ఇస్తారు. సౌకర్యాలు కూడా సమానమే. కాని ఏలిన వారికి ఒక గొప్ప సౌకర్యం ఉంది. నోటీసు గీటీసు లేకుండా వీరిని పీకి పారేయొచ్చు. రిట్రెంచ్ మెంట్ చేసినా నష్టపరిహారం ఇవ్వకుండా ఎగ్గొట్టవచ్చు. కాంట్రాక్టు వర్కర్లుగా ఎందరినైనా నియమించుకోవచ్చు. కీలకమైన పనిలో శాశ్వత నియామకాలు ఉండాలనీ, ఎక్కువ మందిని కాంట్రాక్టు కార్మికులతో నింపకూడదనే కఠిన నియమాలు ఉండనే ఉండవు. ఇతర కార్మికులు చట్టబద్ధమైన సమ్మె చేస్తున్నప్పటికీ వీరు సమ్మెలో పాల్గొనే వీల్లేదు. సీజనల్ కార్మికులు అనే ఒక వర్గం ఉంది. వీరిని నియమించుకుంటే ఇంకా సౌకర్యం. వీరిని ఎప్పుడైనా చెప్పాపెట్టకుండా రిట్రెంచ్ చేయవచ్చు. నష్టపరిహారం కోరే హక్కు వారికి ఉండదు. లోక్సభకు శాసనసభలకు ఎన్నికల్లో యాభై శాతం ఓట్లు రాకపోయినా కేవలం 30 శాతం ఓట్లు వచ్చినా గెలిచి అధికార పీఠంలో కూచుంటారు. కాని కార్మిక సంఘాలుగా గుర్తింపు పొందాలంటే 51శాతం కార్మికులు అంగీకరించాల్సిందేనట. పోనీ 51శాతం మద్దతు ఉన్న సంఘాలనైనా గుర్తించాలని ఏదైనా బాధ్యత పరిశ్రమల మీద ఉందా అంటే అదీ లేదు. గుర్తింపు కోసం సమ్మెచేసే పరిస్థితులు మనదేశంలో ఉన్నాయి. సంఘాలు పెట్టుకునే స్వాతంత్ర్యం మనకు అధికరణ 19లో రాజ్యాంగం ఇచ్చింది. ఎన్ని సంఘాలైనా పెట్టుకోండి మేం గుర్తించం అనీ, గుర్తించనీయంఅనీ అంటున్నది ప్రభుత్వం ఈ చట్టాల ద్వారా. జిల్లాకో కార్మిక న్యాయస్థానాలు ఇక ముందు ఉండవు. రాష్ట్రానికి ఒక పారిశ్రామిక ట్రిబ్యునల్ ఉంటుంది. వ్యాపారస్తులకు అనుకూలంగా కార్మిక కర్షకులకు ప్రతికూలంగా శరవేగంగా ప్రభుత్వాలు చేసిన బోలెడు కొత్త చట్టాలతో కొత్త కోర్సులు చదువుకోవలసిన రోజులివి. మేడే శుభాకాంక్షలు చెప్పుకోవచ్చు. కాని కార్మికులకు కాదు, కంపెనీలకు.

## ఎంత దుర్బలత ?!

చూపులో శౌర్యముంది
నడకలో ధైర్యముంది
మాటలో గాంభీర్యముంది
మాటే శిరోధార్యమనే సేన ఉంది
జవనాశ్వమంటి వేగముంది
విశ్వాన్ని గెలవాలనే కాంక్ష ఉంది
విశ్వాసం నిండిన దీక్ష ఉంది

అయితేనేం,
ఓ నా దేశమా!
శ్వాస నిలిపే ఆక్సిజన్‌కు
ఆపత్కాలాన కొరత ఉంది
ఉసురు తీసిన ఉదాసీనత
ముసురులా కమ్ముకొంది
అంతులేని ఆత్మ నిర్భరత
అంతలోనే ఎంత దుర్బలత?!

## కరోనా నానీలు



నమస్కారం
ఇప్పుడు అనివార్యం
కరచాలనం
శకుని కుతంత్రం

కరోనా
గీత దాటుతోంది
గృహ నిర్భంధమే
ఇప్పుడు రక్ష

వలస కూలీలు
విల విల లాడుతున్నారు
కరోనాజీ
కబంధ హస్తాలలో

ఇప్పుడందరూ
యుద్ధవీరులే
భౌతిక దూరమే
రణ తంత్రం

ఇప్పుడంతా
ప్రకృతి వికృతి
కరోనా
వింత ఋతువు రాకతో

కరోనా
అప్రకటిత యుద్ధం
ఇప్పుడు ప్రతి ఒక్కరు
సవ్యసాచే.

# ప్రజలమనిషిగా నిరూపించుకున్న ఈటలకు ఏంటి ఈ కష్టాలు ?

తెలంగాణరాష్ట్రం సిద్ధించాక రెండవసారి టిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ఆరోగ్యశాఖ మంత్రిగా ఈటెల బాధ్యతలు చేపట్టిన తర్వాత అలుపెరగని శ్రామికుడివలె నిర్విరామకృషి చేస్తున్నారనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు.ఏ సమయాన ఆ పదవి స్వీకరించాడో,ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి విజయతాండవంచేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నది. మొదట్లో కొద్దిగా తక్కువ అంచనావేసిన కొద్దిరోజులలోనే దానిప్రభావం ఏమిటో నిరూపించుకున్నది.ఆ సమయంలో వలసకార్మికులు,విద్యార్థులు,ఉద్యోగులు కుల,మత,జాతి అనే తారతమ్యం లేకుండా పేద,ధనిక అనే తేడాలేకుండా ప్రజల ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని జీవనం కొనసాగించేవిధంగా చేసింది.వారికష్టాల గురించి “ వ్రాస్తే రామాయణం - చెబితే మహాభారతం అంత” ఉంటుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇలాంటి కీలకసమయంలో రాష్ట్రవ్యాప్తంగా లాక్ డౌన్ విధించి అందరిని ఆదుకునే ప్రయత్నంచేస్తూ ప్రజలను ఎవరింటికి వారిని పరిమితం చేయడంలో విజయం సాధించారని చెప్పవచ్చు.కానీ ఇక్కడ ప్రభుత్వ డాక్టర్లు,నర్సులు, వైద్యసిబ్బంది, పోలీసు యంత్రాంగం, పారిశుద్ధకార్మికులు తమప్రాణాలను పణంగాపెట్టి విధులు నిర్వహించారు.ఇంటినుండి బయటికి వెళితే ఈ వైరస్ ఎక్కడ అంటుకుని కుటుంబసభ్యులకు పాకుతుందని భయపడి “బ్రతికుంటే బలుసాకుతిని బ్రతకవచ్చు” అనే సామెతల ఎవరికివారు ఇంటికే పరిమితమయ్యారన్న విషయం అందరికీ తెలిసిందే.ఈ విపత్కర సమయంలో రాష్ట్రప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు,మంత్రులు ఉన్నారన్న విషయంకూడా ఎవరికీ తెలియదు. కానీ ఆరోగ్యశాఖమంత్రిగా ఈటలమాత్రం వీరందరినీ సమన్వయపరుస్తూ,కేంద్రంతో ఎప్పటికప్పుడు అన్నివిషయాలను తెలియజేస్తూ,మనరాష్ట్ర పరిస్థితులను పరిశీలిస్తూ,కావలసిన వనరులను సమకూర్చుతూ తమప్రాణాలకు తెగించి పనిచేశారనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు. రాష్ట్రంలో రెండవసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరు అవునన్నా,కాదన్నా కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రులు కేటీఆర్,హరీష్ రావు మరియు ఈటెల తప్ప మిగతావారి ప్రస్తావన కరువైంది.అందులో సైతం కరోనీకరణలో కేవలం ఈటల రాజేందర్ మాత్రమే ఆరోగ్యశాఖమంత్రిగా సమీక్షలు,సమావేశాలు,పర్యవేక్షణ అంటూ తమ కుటుంబానికి దూరంగాఉంటూ ప్రాణాలకుతెగించి విధులు నిర్వర్తిస్తున్నారనడంలో ఎలాంటి అవాస్తవం లేదు. ఇలాంటి వ్యక్తి పై గత కొన్ని రోజులుగా భూ కబ్జా ఆరోపణలు చేస్తూ ఒకింత ఇబ్బంది పాలు చేయడం జరుగుతుంది. ఈ విషయంలో సాక్షాత్తు ఈటలనే మీడియా సాక్షిగా తనపై వచ్చిన ఆరోపణలను పరిశీలించడానికి ప్రభుత్వం ఎన్ని కమిటీలు అయినా వేసుకోవచ్చు. నిజ నిర్ధారణ అయిన తరువాత తప్పు జరిగిందని తెలిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని ప్రకటించడం ఆయనకే చెల్లింది. అయినా దేశంలో ప్రతి రాజకీయ నాయకుల పై విచారణలు జరిపి నిగ్గు తేల్చాల్సిన అవసరం కూడా ఎంతో ఉన్నది. కానీ కక్షగట్టేధోరణి అంతా సరి అయినది కాదు.ఈటెల విద్యార్థిదశ నుండి పలుసమస్యలపై పోరాడి,తెలంగాణ రాష్ట్రసమితిపార్టీ ఆవిర్భావం నుండి పార్టీలోఉంటూ,పార్టీ అధినాయకత్వం చెప్పినవిధంగా,తూ.చా.తప్పకుండా నడుచుకుంటూ,తనవంతుబాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ,పార్టీబలోపేతానికి తనవంతు పాత్రవహిస్తూ,ప్రత్యేక తెలంగాణరాష్ట్రంలో కీలకంగా పనిచేసి,వైయస్ రాజశేఖర్రెడ్డి హయాంలో టీఆర్ఎస్ ఎల్పీనేతగా వ్యవహరించి తనవాగ్ధాటితో అందరిని ఆకట్టుకున్న విషయం నగ్నసత్యం.మనరాష్ట్రం నూతనంగా ఆవిర్భవించాక 2014లో తొలి మంత్రివర్గంలో ఆర్థిక,ప్రణాళిక శాఖ,చిన్నమొత్తాల పొదుపు, రాష్ట్రలాటరీలు, పౌరసరఫరాలు,తూనికలు కొలతలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ బాధ్యతలు నిర్వహించి,



తనదైనశైలిలో ప్రత్యేకతను చాటుకుంటూ,2019లో రెండవసారి ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రివర్గంలో వైద్య ఆరోగ్యశాఖమంత్రిగా విధులు నిర్వర్తిస్తూ,తన బాధ్యతలను సక్రమంగానిర్వర్తించి ప్రజలచే అభినందించబడ్డారనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు.రాజకీయాలలో ఒకనాయకుడిని అణగద్రొక్కాలన్నా ,పైకి తీసుకురావాలన్న క్షణంలో జరిగేపని.నిస్వార్థంతో సామాజికాభివృద్ధికి పాటుపడుతూ,సమాజ సంక్షేమమే ధ్యేయంగా భావించి పనిచేసే నాయకులకు సైతం ఒక్కసారిగా పాతాళంలోకి అణగద్రొక్కి కోలుకోలేనివిధంగా చేయవచ్చు.అలాగే ఏమితెలియని వ్యక్తిని ప్రణాళికయుతంగా అత్యుత్తమవ్యక్తిగా చిత్రీకరించే వెసులుబాటును రాజకీయాలలో చూడవచ్చు.ఇక్కడ ఒకప్రత్యేకమైన విషయం సంతరించుకున్నది.నిబద్ధతతో ప్రజలపక్షాన నిలిచి,పనిచేసేవ్యక్తిని ఎంతగా అనగద్రొక్కాలనుకుంటే అంతగా ఆదరణపొందే అవకాశం సైతం రాజకీయాలలో దాగిఉన్నది.అంటే రాజకీయాలలో మనుగడ సాగించాలంటే ఒళ్ళంతా కళ్ళుచేసుకుని,అనుక్షణం పరిశీలిస్తూ,రాబోయేముప్పును సైతం పసిగడుతూ,ప్రజలలో ఆదరణపోకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.ఈవిషయాలలో సైతం ఈటెల రాజేందర్ నూటికినూరుపాళ్లు విజయం సాధించి,అసలుసిసలైన రాజకీయవేత్తగా శాశ్వతంగా ముద్రవేసుకున్నారనడంలో ఎలాంటి అబద్ధం లేదు.ఈటల రాజేందర్ రాష్ట్రంలో 55 లక్షల జనాభాకలిగిన ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వాడైనా, మొదటి నుండి ఉద్యమనేపథ్యం కలిగిన వ్యక్తిగా,దళితబహుజనులకు అండగా ఉంటూ,వారి సమస్యలకు పరిష్కార మార్గాలను చూపెడుతూ, అందరివాడిలా అజాతశత్రువుగా పేరుతెచ్చుకుని, తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సమస్యను జఠిలం చెయ్యకుండా, మొదట్లోనే పరిష్కార మార్గాలను అన్వేషించి, ముగింపు పలకాలని ఆశిద్దాం.

డా.పోలం సైదులు ముదిరాజ్,
9441930361.

## మేడే ఒక చరిత్రాత్మక చైతన్య దినం




వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల కేంద్రంలో స్థానిక 33 కె.వి బై 11 కెవి సబ్ స్టేషన్ ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కుసంగి శ్రీనువాసు కార్యదర్శి బొట్ల రాజేష్ లు పాల్గొని మాట్లాడుతూ మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవం అంబేద్కర్ తీసుకు వచ్చినటువంటి కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ విద్యుత్ శాఖలో ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ వ్యవస్థ ముందుకు తీసుకొస్తూ కార్మికులకు అన్యాయం చేసే విధంగా ఉన్నటువంటి విషయాలను మేడే సందర్భంగా కార్మికులంతా ఐక్యంగా ఉండాలని విద్యుత్ సంస్థల కాపాడుకోవాలని వారు ఘంటాపథంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు కార్యదర్శి బోయ మల్లేశం, సూర్యనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల బిక్షపతి,సబ్ డివిజన్ అధ్యక్షుడు వెంకన్న, వలిగొండ సెక్షన్ లీడర్ దేశ పాక అశోక్,రామన్నపేట సెక్షన్ లీడర్ గోపాల్, సైదులు,ముక్క శ్రీనివాస్, దేవేందర్,మదర్,సోమయ్య, కృష్ణ,చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ మేడే వేడుకలు



వలిగొండ,వేం 01, ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో శనివారం వేడే వేడుకలను భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కోలగాని వెంకటేశం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కార్మికుడు మేడే వేడుకలు నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కాడిగల్ల రామ నరసింహ,లింగయ్య, ఇ%శీ%జమూరి యాదయ్య, నాగేష్,కోలగాని యాదయ్య, బోడ బాల్లయ్య,మాటూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహార దినోత్సవం



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి స్వీయ నిర్బంధమే శ్రీరామరక్ష,నిర్లక్ష్యం వద్దు అప్రమత్తతే ముద్దు,రోజు రోజుకూ కరోనా కేసులు పెరుగుతున్నాయనీ, నిర్లక్ష్యం చేయకుండా,ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి కోవిడ్ మార్గదర్శకాలు పాటించాలని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్యపర్యవేక్షకుడు నాశబోయిన నరసింహ అన్నారు. శనివారం మొగిలిపాక గ్రామంలో గ్రామ ఆరోగ్య పోషకాహార దినోత్సవంలో భాగంగా గర్భిణులకు,చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలతో పాటు కరోనా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తల్లులకు అవగాహణ కలిగించారు. అనంతరం ప్లకార్డ్తో ప్రదర్శన నిర్వహించారు. భౌతిక దూరం పాటించాలని, తరచుగా సబ్బునీటితో చేతులు శుభ్రం చేసుకోవాలని,ఇంట్లోని వుండి కరోనా వైరస్ వొంట్లోకి రాకుండా నివారించాలని అన్నారు. ప్రతిఒక్కరు తప్పకుండా మాస్క్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు మంచికంటి జానకి రాములు,ఏ.సాలమ్మ,ఆషా కార్యకర్త రేష్మా, గర్భిణులు,బాలింతలు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |


# సర్వమత సౌభ్రాతృత్వమే లక్ష్యం: వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ మే 01 ప్రజాపాలన బ్యూరో : సర్వమత సౌభ్రాతృత్వమే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ముస్లింలకు రంజాన్ కానుకలన్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్ని మతాలలోని ప్రాముఖ్య పండుగల సందర్భాన్ని పురస్కరించుకొని కానుకలు ఇచ్చే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బతుకమ్మ పండుగకు చీరలు, క్రిస్మస్, రంజాన్ పర్వదినాల్లో పేదలకు కొత్త దుస్తులు అందజేస్తుందన్నారు. పండగ రోజున అందరూ కొత్త దుస్తులు ధరించాలనేది సీఎం కేసిఆర్ ఆశయమన్నారు. కరోనా సెకండ్ వేవ్ నేపథ్యంలో ముస్లింలు రంజాన్ పండుగను కొవిడ్ నిబంధనలకు అనుగుణంగా జరుపుకోవాలని కోరారు.

మహావీర్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ :

కోవిడ్ బాధితుల వార్డు తనిఖీ

అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని సిబ్బంది పై ఆగ్రహం అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన %+ూ% పైన కనీసం అవగాహన లేదన్నారు. జిఓ కు సంబంధం లేకుండా అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. అందుబాటులో ఉన్న కోవిడ్ రోగుల బంధువులతో హాస్పిటల్ సిబ్బంది అందిస్తున్న వైద్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. బంధువులు ఉంటున్న కుటుంబీకులు అందరూ కూడా కరోనా భారిన పడకుండా విధిగా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. హాస్పిటల్ తీరుపై తక్షణమే జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. డిఎం అండ్ హెచ్ఓ కు ఫోన్ ద్వారా విషయం తెలియజేసి హాస్పిటల్ పైన విచారణ జరపాలని అదేశించారు. ప్రతి కరోనా రోగికి ఇస్తున్న వైద్య వివరాలకు సంబంధించి పూర్తి నివేదికను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల, వికారాబాద్ ఎంపీపీ చంద్రకళ, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నారెగూడెం కమాల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సామల పురుషోత్తం రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ముత్తాహార్ షరీఫ్, కౌన్సిలర్ అనంత్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు తస్వర్ అలీ, వికారాబాద్ మండల కో ఆప్షన్ మెంబర్ జాఫర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్య శాఖా మంత్రి ఈటల రాజేందర్ కు మద్దతుగా ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



జిన్నారం, మే 01, ప్రజాపాలన ప్రతినిధి:జిన్నారం మండలంలో పార్టీలకు అతీతంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ ముదిరాజ్ పై వస్తున్న తప్పుడు ప్రచారలన్నీ, ముఖ్యమంత్రి కక్ష సాధింపు చర్యలో భాగమని జిన్నారం మండల వైస్ ఎంపీపీ, ముదిరాజ్ సంఘం మాజీ కోర్ కమిటీ కన్వీనర్ గంగు రమేష్ ముదిరాజ్, జిన్నారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నరబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ లు అన్నారు, వారు మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ ముదిరాజ్ వస్తున్న తప్పుడు ప్రచారాలను ఖండిస్తూ ఈటల రాజేందర్ కు సంఘీభావం తెలుపుతూ డా బి ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, మండల తహశీల్దార్ కార్యాలయంలో మోమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వీర్నాల సత్యనారాయణ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు బిక్షపతి ముదిరాజ్, పుట్టి భాస్కర్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, జిన్నారం గ్రామం అధ్యక్షులు కావాలి శేఖర్,సురేశ్, ఊట్ల అధ్యక్షులు పూజారి రాజు ముదిరాజ్, జిన్నారం గ్రామ ప్రధాన కార్యదర్శి మున్ని శ్రీనివాస్ ముదిరాజ్,అంబటి కృష్ణ ముదిరాజ్,సాయి ముదిరాజ్,పుట్టి సురేశ్ ముదిరాజ్. గూడెం భిక్షపతి ముదిరాజ్. రాళ్లకత్వా అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్, అండుర్ ప్రధాన కార్యదర్శి రాములు ముదిరాజ్,రవీందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు..

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ




మేడిపల్లి, మే1 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు అందిస్తున్న రంజాన్ తోఫాను హబ్సిగూడ డివిజన్లోని నవరంగ్ గూడా మసీద్ –ఈ –సాలేహీన్లో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ముస్లింలకు తోఫాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం రవి కుమార్, బీజేపీ నాయకులు సంజయ్ పట్టేల్, చెల్లోజు, ఎల్లాచారి, నాగుల శ్రీనివాస్, ప్రవీణ్, శివగౌడ్, అశోక్, మసీదు కమిటీ సభ్యులు అధ్యక్షులు సయ్యద్ సాదిక్ గౌరీ, షేక్ నాగూర్ వాలి, మహ్మద్ ఖాజా ,అబ్బు, సర్దార్ ,అక్బర్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మాస్కుధరించు...కరోనాను తరిమికొట్టు

**ద్యాచారం 2వ వార్డు మెంబర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పట్లోల్ల రజినీకాంత్**



వికారాబాద్ మే 01 ప్రజా పాలన బ్యూరో : ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించి కరోనాను తరిమికొట్టేందుకు సహకరించాలని ద్యాచారం గ్రామం రెండవ వార్డు మెంబర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రజనీకాంత్ పిలుపునిచ్చారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని ద్యాచారం గ్రామానికి చెందిన 2వ వార్డులోని ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలనే లక్ష్యంతో సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసరం ఉంటేనే తప్ప ఇళ్ల నుండి బయటకి రావొద్దని సూచించారు. చేతులను శానిటేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులు చేసేటప్పుడు కూడా మాస్కులు ధరించి భౌతిక దూరాన్ని పాటించాలని హితవు పలికారు గుంపులు గుంపులుగా ఒకే దగ్గర చేరి మాట్లాడ రాదన్నారు. కంటికి కనపడని శత్రువును తరిమి కొట్టాలంటే ప్రజలందరూ మానసికంగా ధైర్యముతో ఎదుర్కోవాలని వివరించారు. రెండో వార్డు లోని ప్రతి గల్లీలో గ్రామపంచాయతీ కార్మిక సిబ్బందితో శానిటేషన్ చేయించానని తెలిపారు.

## చేగొమ్మ పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు

**ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. ఇంటూరి**



పాలేరు మే 1( ప్రజాపాలన ప్రతినిధి) :చేగొమ్మ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో జీళ్ళచేరువు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో టిఆర్ఎస్ హమలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండా ఎగురవేసిన .చేగొమ్మ పిఎసిఎస్ చైర్మన్ .సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ .ఇంటూరి శేఖర్, .ఈసందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో %ుూజ% ఇంచార్జ్ బాలబోయిన రమేష్ సర్పంచ్ కొండ సత్యం ఉప సర్పంచ్ గోపి హరి నాథ్ ఎంపీటీసీ అంబాలా ఉమ శ్రీనివాస్ సొసైటీ డైరెక్టర్ గోపగాని ముత్తయ్య దేవాలయ చైర్మన్స్ చెన్న వెంకన్న బొడ్డు నరేందర్ దేవాలయ మెంబర్స్ కొండం నాగేశ్వరరావు గోగుల అంజయ్య రైతులు ఐతగాని చిన్న నరసింహ రావు బాలు .మరియు తదితరులు పాల్గొన్నారు

## యూజీడీ పనులను పరిశీలించిన టిఆర్ఎస్ నాయకుడు అల్లేటి శ్రీనివాస్ రెడ్డి



గుమ్మడిదల,మే 01, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని బొంతపల్లి గ్రామంలోని యూజీడీ పనులను టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు,ఆయన మాట్లాడుతూ సుమారు 30 లక్షల రూపాయలతో, సుమారు 600 మీటర్ల యూజీడి పనులు నిర్మాణం అవుతున్నాయని,ముందుచూపుతో భావితరాలకు పటిష్ఠంగా ఉండేటట్లు ఎప్పటికప్పుడు పనులు పరిశీలిస్తున్నట్లు, అలాగే పని విషయంలో రాజీ ప్రసక్తే లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యారాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 25 మందికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వేములకొండ,వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం 77మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 25 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హోమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్ సుమన్ కళ్యాణ్ తెలిపారు.

## మాస్కులు పంపిణీ



మధిర, మే 01, ప్రజాపాలన ప్రతినిధి:కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వాహనదారులకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మాస్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూప్రతి ఒక్కరూ మనవంతు మనం మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వాడాలని అదేవిధంగా తోటివారితో మాస్కు ధరించాలి ఈ ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, దారా బాలరాజు, వెంకయ్య బాబు ఉ ఉనవీన్ రెడ్డి, అక్బర్ మహమ్మద్ అలీతదితరులు పాల్గొన్నారు.

## మే డే ఉత్సవాలల్లో ఎంపీపీ సద్ది ప్రవీణ

బొంతపల్లి,మే 01, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామ పరిదిలోని డా బి ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో కార్మిక ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవ ఉత్సవాలు నిర్వహించారు,ఈ కార్యక్రమనికి గుమ్మడిదల ఎంపీపీ సద్ది ప్రవీణ హాజరై జండా ఆవిష్కరించారు,ఆమె కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సద్ది విజయ భాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గోపాల్,గ్యారాల మల్లేష్ ముదిరాజ్,వార్డు సభ్యులు చక్రపాణి,శ్రీనివాస్, నగేష్,రాంప్రసాద్,రమేష్ తదితరులు పాల్గొన్నారు..



# బెల్లంపల్లిలో ఘనంగా "మే" డే ఉత్సవాలు

బెల్లంపల్లి మే 1 ప్రజా పాలన ప్రతినిధి: 135 వ మేడే ఉత్సవాలను బెల్లంపల్లి పట్టణం లోని వివిధ కార్మిక సంఘాల కార్యాలయాల వద్ద గనుల వద్ద ఘనంగా జరుపుకున్నారు. శనివారం నాడు స్థానిక టీ ఎన్ టి యు సి కార్యాలయం వద్ద బెల్లంపల్లి ఏరియా ఎస్ సి ఎల్ యు బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు మణి రామ్ సింగ్ జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ 8 గంటల పని కోసం అమెరికాలోని చికాగో నగరంలో అక్కడి కార్మికులు వందల సంవత్సరాల పోరాటం చేసి అమెరికా సామ్రాజ్యవాదులు అక్కడి కార్మికుల తో 18 గంటల పనిచేస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తుంటే 18 గంటల పని కి వ్యతిరేకంగా ఎన్నో ఆందోళన కార్యక్రమాలు చేస్తుంటే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల తుపాకులతో కార్మికులను కాల్చడంతో వందలాది కార్మికుల రక్తం ఏరులై పారుతుంటే ఆ రక్తంలో ముంచి జెండాను ఎగరవేసినారని చివరికి కార్మిక ఉద్యమానికి తల వంచి 1886 మే ఒకటవ తేదీన బ్రిటిష్ సామ్రాజ్యవాదులు 8 గంటల పని దినాలు అమలు పరిచారని దానికి గుర్తుగా ఈ మే డే ఉత్సవాలు జరుపుకుంటున్నామని అన్నాడు, మనదేశంలో బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను కుదిస్తూ లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి, బ్యాంకింగ్, రక్షణ రంగం, బొగ్గు గనులను ప్రైవేటీకరణకు కార్మిక చట్టాలను 4 కోడ్లు గా మార్చి బడా పెట్టుబడిదారులు అయినా ఆదానీ, అంబానీలకు, బడా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని కనుక తెలంగాణ రాష్ట్రంలో అన్ని కార్మిక సంఘాలు ఐక్య ఉద్యమాలకు కలసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమానుల్లాఖాన్, మద్దెల రాజనర్సు, గద్దల నారాయణ, బొల్లు మల్లయ్య, చింతల రమేష్, గంగాధర్ గౌడ్, సిహెచ్ ప్రకాష్, పులి రాజ్ కుమార్, కొమురక్క, తదితరులు పాల్గొన్నారు. బెల్లంపల్లి పట్టణం లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో గెల్లి రాజలింగు ఆవిష్కరించగా. ఏరియా హాస్పిటల్ లో సీనియర్ కార్మికుడు సురేష్ పాల్. ఏ ఐ టి యు సి. సి ఐ టి




యు, ఎం సి పి ఐ యు కార్యాలయాల వద్ద ఆయా కార్మిక సంఘాల నాయకులు కార్మికులు పాల్గొని జెండాలను ఆవిష్కరించారు.

## పారిశుధ్య కార్మికుల సేవ మరువలేనిది



పరిగి మే 01, ప్రజాపాలన ప్రతినిధి: శనివారం రోజు కార్మికుల దినోత్సవం సందర్భంగా బాస్పల్లి గ్రామ పాలక వర్గం వారు గ్రామంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను మరియు కారోబార్, ఆశావర్కర్ లను శాలువాలతో సన్మామనించి సత్కరించారు. గ్రామంలో కరోనా కేసులు నిర్మూలించటంలో పారిశుధ్య కార్మికులు ప్రత్యేక కృషి చేస్తున్నారని సర్పంచ్ పద్మ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా మందులు పిచికారీ చేయడం,మోరీలు శుభ్రపర్చడం,ఆశావర్కర్ ప్రతి ఇల్లు ఇల్లు తిరిగి గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని టెస్టులు చేయించడం, వాక్సిన్ ఇప్పించడం, కారోబార్ గ్రామంలో ప్రజలు సామాజిక దూరం పాటించేలా చూడటం, అందరు మాస్కులు పెట్టుకునేలా కారోబార్ పర్యవేక్షంచడం, ఈ విదంగా వారు పడిన కష్టాన్ని గుర్తించి వారినీ సన్మానించడం జరిగిందని సర్పంచ్ పద్మా శ్రీనివాస్ పత్రిక ప్రకటనలో తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి చెంద్రకాంత్, ఉప్ప సర్పంచ్ బిచ్చిరెడ్డి మరియు వార్డ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే మైనార్టీల అభివృద్ధి

### రంజాన్ గిఫ్టుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు, మే 01, ప్రజాపాలన ప్రతినిధి:రంజాన్ పర్వదినం పురస్కరించుకొని అర్హులైన ప్రతి ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం పటాన్చెరు పట్టణంలోని పెద్ద మసీదు ప్రాంగణం లో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు వారి వారి ప్రధాన పండుగలను సంతోషంగా నిర్వహించుకోవాలన్న సమున్నత లక్ష్యం తో బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు,కరోనా మూలంగా తీవ్ర ఇబ్బందులు ఉన్నప్పటికిని సంక్షేమ పథకాల అమలులో వెనుకడుగు వేయడం లేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల గిఫ్ట్ ప్యాక్ లను ప్రభుత్వం పంపిణీ చేసేందుకు నిర్ణయించిందని తెలిపారు,నియోజకవర్గంలోని ప్రతి మసీదు కమిటీ ఆధ్వర్యంలో వారి వారి పరిధిలోని అర్హులైన నిరుపేద ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పార్టీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్, అజ్మత్, మొయిన్, ఇమ్రాన్, మైనారిటీ ప్రముఖులు, పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న టీఆర్ఎస్



వికారాబాద్, మే 01, ప్రజాపాలన ప్రతినిధి:కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక హక్కులను కాల రాస్తుందని టిఆర్ఎస్ కార్మిక విభాగం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు భూమొల్ల క్రిష్ణయ్య విమర్శించారు. శనివారం ప్రపంచ కార్మిక దినోత్సవ మే డే ను పురస్కరించుకుని టిఆర్ఎస్కెవి జిల్లా కమిటీ డీసీఎంఎస్ హమాలీ మార్కెట్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక సిఎంఎస్ గోడౌన్ ముందు మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక వర్గాన్ని ఉద్దేశించి కృష్ణయ్య మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కాలరాస్తుందని ఎద్దేవా చేశారు. బహుళజాతి సంస్థలు బడా పెట్టుబడిదారులకు తలొగ్గి కార్మిక చట్టాలను మార్చి వేసిందని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్పులు చేసిందని విమర్శించారు. కేంద్రంలోని ప్రభుత్వ పరంగా ఉన్న సంస్థల్ని కారుచౌకగా అంబానీ, అదానీలకు అమ్ముతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లక్షలాది కార్మికులు వీధుల పాలు అయ్యారని ఆరోపించారు. కార్మికులు దాచి పెట్టుకున్న పీఎఫ్ డబ్బులు సైతం వాడుకుందని విమర్శించారు. దాచుకున్న పిఎఫ్ డబ్బులకు వడ్డీ సైతం తగ్గించిందని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య, బి రమేష్, బి కృష్ణ, టి లోకయ్య, పి దుర్గయ్య, బి అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరులో కరోనా పై అవగాహనా కార్యక్రమం



మధిర మే 01, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున %జూష్త్రష% ఇంచార్జ్ వైద్య అధికారిణి %ణతీ% పుష్ప లత దెందుకూరు మేడం ఆధ్వర్యంలోచిలుకూరు సర్పంచ్ శ్రీమతి నిడమానూరి సంధ్యా వంశీ సమక్షంలో చిలుకూరు బీసీ కాలనీలొ కరోనా వైరస్ కట్టడి గురించి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ప్రజానీకం కరోనా రూల్స్ పాటించాలని బౌతిక దూరం చేతులు శుభ్రం మాస్క్ తప్పని సరి అని పలు విషయంలు పారామెడికల్ %ఎం% లంకా కొండయ్య బృందం సంపూర్ణ ముగా వివరించారు. ఈసందర్బంగా సర్పంచ్ నిడమానూరి సంధ్య వంశీ మాట్లాడుతూ కరోనా వైరస్ ప్రభావం ఎక్కువగా పెరగకుండా రక్షణ చర్యలు చేపడుతున్నాం అని గ్రామంలొ హైపో క్లోరైడ్ ద్రావణం పిచికారి బ్లీచింగ్ చల్లి%శీ%చటం మొదలగు కార్యక్రమంలు చే పడుతున్నాం అని తెలియ పరిచినారు. ఈకార్యక్రమంలో బౌతికా దూరం పాటిస్తూ సర్పంచ్ సంధ్య వంశీ %ష్త్రం% కొండయ్య %ఖఅఎ% భారతి %ఖఅఎ% నాగమణి అంగన్వాడీ సిబ్బంది చాట్ల విజయమ్మ ఆశ కుక్కమళ్ళా సుధారాణి ఆయా మరియమ్మ డ్వాక్రా లీడర్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఎల్లప్పుడూ అండదండ సీఎం కేసీఆర్



బాలపూర్:మే 01, ప్రజాపాలన ప్రతినిధి: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతో అండ .. అని బొద్ర మోనీ రోహిణి రమేష్ ముదిరాజ్ అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుర్మలగూడ 10వ డివిజన్ కార్పొరేటర్ బొద్ర మోనీ రోహిణి రమేష్ ముదిరాజ్ సమక్షంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం నాడు అందజేశారు. అనంతరం కార్పొరేటర్ రోహిణి మాట్లాడుతూ.... కరోన విలయతాండవం చేస్తున్న పరిస్థితుల్లో జంకకుండా ఇచ్చిన మాట పైన మడమ తిప్పకుండా నిల్చనా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారి అండతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులు భద్రం జంగయ్య 60 వేల రూపాయలు చెక్కును, అదేవిధంగా వి. జగదీష్ 47 వేల ఐదు వందలు రూపాయల చెక్కును మాజీ ఉప సర్పంచ్ టేకుల మల్లా రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ చేతుల మీదగా రెండు చెక్కులుకలిపి(1,07,500 )రూపాయలు అందజేస్తూ, కరోనా మహమ్మారి ప్రతిరోజు జాగ్రత్తలు పాటించాలని నియమనిబంధనలు చెప్పారు. ఈ కార్యక్రమం లో కేసరి విజయ భాస్కర్ రెడ్డి, భద్ర మోనీ గణేష్, బాధితులు, తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ కంట్రోల్ కమిటీ సభ్యులు నియామకం...



జగిత్యాల, మే 01 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణరాష్ట్రంలో కరోనా వైరస్ నేపథ్యంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు శాసన మండలి సభ్యుడు టి. జీవన్ రెడ్డి సారధ్యంలో జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు వద్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో కోవిడ్ కంట్రోల్ కమిటీ సభ్యులను నియమించారు. ఈ కమిటిలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండ మధు లైశెట్టి విజయ్ పులి రాము గుంటి జగదీశ్వర్ రాంప్రసాద్ రఘువీర్ గౌడ్ తోట నరేష్ కచ్చు హరీష్ వేణుమాధవ్ జీవన్ రెడ్డి కుతుబద్దీన్ గంగాధర్ సోషల్ మీడియా కో- అడినేషన్ సభ్యులు కట్ట శివకుమార్ హరీష్ నజీర్ 24 గంటల హెల్ప్ లైన్ సభ్యులు వద్లూరి లక్ష్మణ్ కుమార్ బండ శంకర్ నక్క జీవన్ అందుబాటులో ఉంటారని తెలిపారు.

## ఘనంగా మేడే వేడుకలు

తాండూర్, మే 01, ప్రజాపాలన ప్రతినిధి: తాండూరు పట్టణంలో మేడే వేడుకలను కార్మికులు వైభవంగా జరుపుకున్నారు తాండూరు మున్సిపల్ కార్యాలయం ముందు ఏ ఐ టి యు సి కార్మిక జెండాను ఎగరవేశారు అదేవిధంగా తాండూర్ బస్టాండ్ సమీపంలో కార్మికుల జెండా ను ఎగరవేశారు తాండూర్ చౌరస్తా లో సిఐటియు జెండాను ఎగరవేశారు కార్మికుల హక్కుల కోసం పోరాడిన కార్మిక సంఘాలు ఈరోజు మేడే సందర్భంగా ఎర్ర జెండా ఎగురవేసి వైభవంగా జరుపుకున్నారు తాండూర్ మండలం లోని మల్కాపూర్ సిమెంట్ కర్మాగారాలలో కరణ్ కోట సిమెంట్ కర్మాగారాలలో కార్మిక జెండాలను ఎగురవేసి వైభవంగా జరుపుకున్నారు బషీరాబాద్ లో కరోనా కారణంగా ఎగరాలి ఎర్రజెండా ఎర్రజెండా లో కార్మికులు ఎగురవేయ లేదు కరుణ కారణంగా దుకాణాలు బంద్ ఉంచారు

## ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు



పటాన్ చెరు, మే 01, ప్రజాపాలన ప్రతినిధి:కార్మికుల సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని శనివారం పాశమైలారం పారిశ్రామిక వాడలోని కిర్బీ పరిశ్రమ, పటాన్చెరు పట్టణంలోనీ అంబేద్కర్ సర్కిల్ వద్ద టిఆర్ఎస్కెవి జెండాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంపద సృష్టికి కార్మికుల శ్రమయే మూలమని కొనియాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో టి ఎస్ ఐ పాస్ ద్వారా నూతన పారిశ్రామిక పెట్టుబడి విధానం అమలులోకి తీసుకువచ్చిన తర్వాత పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించడం ప్రారంభమైందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా కార్మికుల సంక్షేమానికి సైతం చట్టాలు రూపకల్పన చేసినట్లు తెలిపారు. ప్రధానంగా అసంఘటిత రంగ కార్మికుల భద్రతకు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో కార్మిక రంగానికి అనునిత్యం అండగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, టిఆర్ఎస్కెవి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్, నర్ర బిక్షపతి, అంతి రెడ్డి, కార్మిక విభాగం నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా బాధితులు ధైర్యంగా ఉండాలి...



బీరుపూర్, మే 01 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండలంలోని తుంగుర్ గ్రామంలో ఎంపీడీవో పుల్లయ్య పర్యటించి కొవిడ్ -19 కరోనా సోకిన వారికి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆహారం తదితర అంశాలపై సలహాలు సూచనాలు చేశారు. గ్రామంలో మొత్తం పర్యటిస్తూ కోవిడ్ సోకిన రోగులు ధైర్యంగా ఉండాలని కొన్ని అపోహలు తలగించి మంచి ఆహారం తీసుకోని విశ్రాంతి తీసుకోవాలని కోరారు. మిగత కుటుంబ సభ్యులు టెస్టులు చేసుకోవాలని హోంఐసోలేషన్ లో ఉండాలని అన్నారు. గ్రామంలో చేపడుతున్న కరోనా నివారణ చర్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆశ కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 15 డివిజన్ లో డ్రైనేజ్ సమస్య త్వరలోనే పరిష్కారం



బాలపూర్, మే 01, ప్రజాపాలన ప్రతినిధి:కాలనీవాసులతో డ్రైనేజ్ పైప్ లైన్ తొందరలోనే పరిష్కరిస్తామని కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి పేర్కొన్నారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ డిప్యూటీ మేయర్, మాజీ వైస్ చైర్మన్, కలిసి సీత ఏవెన్యూ కాలనీ,సిఎన్.ఆర్. కాలనీ శనివారం నాడు సందర్శించారు. ఇరు కాలనీ వాసులతో ఇక్కడ ఉన్న డ్రైనేజి పైపులైను అతి తొందరలో పరిష్కరిస్తామని చెప్పారు. కాలనీ వాసులు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరుగురు కాలనీవాసులు అందరు, స్థానిక కార్పొరేటర్ డిప్యూటీ మేయర్, ఇబ్రమ్ శేఖర్ మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సిఐ జితేందర్ రెడ్డి



తాండూర్ మే 01, ప్రజాపాలన ప్రతినిధి: తాండూర్ సి ఐ గా నూతన సి ఐ జితేందర్ రెడ్డి శనివారం రోజు పదవీ బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేసిన సీఐ రవికుమార్ బదిలీపై మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్లనున్నారు తాండూరు లో పనిచేసిన సీఐ రవికుమార్ మున్సిపల్ ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించారు ఇప్పుడు సిఐగా ఇదే నియోజకవర్గానికి వచ్చారు బాధ్యతలు స్వీకరించిన సీఐజితేందర్ రెడ్డి తాండూరు మండలం యాలాల మండలం ఎస్ఐ విధులు నిర్వహించారు

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచిత మాస్కులు పంపిణీ...



జగిత్యాల, మే 01 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదేశానుసారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్వర్యంలో కరోనా దృష్ట్యా ప్రజలకు ఉచిత మాస్కులు పంపిణీ కారేక్రమం చేపట్టారు. ఓల్డ్ బస్ స్టాండ్ లో పేద ప్రజలకు మాస్కులను పంపిణీ చేశారు. లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో కరోనా రోగులకు హెల్ప్ లైన్ సెంటర్ను ఏర్పాటు చేయుడం జరుగుతుందని బెడ్స్ ఆక్సిజన్ మరియు ప్లాస్మా కొరత ఉన్న వాళ్లకు తమ వంతు సాయంగా ఏలాంటి కొరత లేకుండ చూడడానికి హెల్ప్ లైన్ సెంటర్ను ఏర్పాటు చేస్తున్నామని కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలని ప్రభుత్వన్నీ లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి.పిసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్ రాధ కిషన్ రావు కమల్ బాయ్ కౌన్సిలర్ నక్క జీవన్ కట్ట శివకుమార్ ఉత్తురి గంగాధర్ బాస ప్రకాష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ గుండ మధు పోతునక మహేష్ లైశెట్టి విజయ్ తోట నరేష్ గిరిధర్ కొంద్ర రాజేష్ హరీష్ చందు తదితరులు పాల్గొన్నారు.

## బట్టల దుకాణం యజమానులకు కోవిడ్ విస్తరణ అవగాహన

### వికారాబాద్ పట్టణ సీఐ రాజశేఖర్



వికారాబాద్ మే 01 ప్రజా పాలన బ్యూరో :కోవిడ్ 19 సెకండ్ వేవ్ విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో తగు రక్షణ చర్యలు చేపట్టాలని వికారాబాద్ పట్టణ సీఐ రాజశేఖర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బట్టల దుకాణాల యజమానులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. బట్టలు కొనుగోలు చేసేందుకు వచ్చే వినియోగదారులు కోవిడ్ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి దుకాణం యజమాని తాను ముందుగా మాస్కు ధరించి కొనుగోలుదారులకు మాస్కులు ధరించి భౌతిక దూరం పాటించాలని సూచించాలని వివరించారు. దుకాణాలలో జన సమూహం ఎక్కువగా ఉండరాదని చెప్పారు. కోవిడ్ 19 సెకండ్ వేవ్ ను నివారించేందుకు ఒకరికొకరం సమన్వయం చేసుకుంటూ ముందుకు కదులుదామని పిలుపునిచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, దుకాణాల యజమానులు, వినియోగదారులు పాల్గొన్నారు.



## క్రియేటివ్ డైరెక్టర్ పుకార్లకు చెక్ పెట్టనున్నాడా..??




ప్రస్తుతం కరోనా కారణంగా సినిమా ఇండస్ట్రీలో అనుకోని మార్పులు చోటుచేసుకుంటాయి. అనుకున్నవన్నీ తారుమారు అవుతూ అనుకోనివి జరిగి పోతుంటాయి. ప్రస్తుతం అలాంటి పరిస్థితి టాలీవుడ్ ఇండస్ట్రీలో కనిపిస్తుంది. ఎందుకంటే ఎంతో కష్టపడి సినిమా ప్రమోషన్స్ చేసాక సరిగ్గా విడుదల సమయంలో వాయిదా అనే పదం వినిపించే సరికి చాలా నిరుత్సాహపడాల్సి వస్తుంది. కొన్ని సినిమాల విషయంలో ఇదే జరిగింది. మరికొన్ని సినిమాలు ఎంతవరకు పూర్తయ్యాయో తెలియదు. కానీ రిలీజ్ కు రెడీ అయిపోయింది అనే వార్తలు వింటుంటాం. అందులోను ఎలా రిలీజ్ చేయబోతున్నారు..? అనే విషయం కూడా ఎవరికి వారే పుకార్లు సృష్టించేసరికి మేకర్స్ దిగిరావాల్సి ఉంటుంది.ప్రస్తుతం ఇలాంటి పరిస్థితి మెగాహీరో వైష్ణవ్ తేజ్ – డైరెక్టర్ క్రిష్ సినిమా విషయంలో ఏర్పడింది. ఏంటంటే.. వైష్ణవ్ డెబ్యూ మూవీ ఉప్పెన విడుదలకు ముందే లాక్డౌన్ సమయంలో క్రిష్ సినిమా షూటింగ్ కంప్లీట్ అయిపోయింది. వైష్ణవ్ – రకుల్ ప్రీత్ సింగ్ జంటగా క్రిష్ ఓ గ్రామీణ నేపథ్యం కలిగిన కథతో సినిమా రూపొందించాడు. అదికూడా కొండపోలం అనే పుస్తకం ఆధారంగా తెరకెక్కినట్లు సినీవర్గాలు చెబుతున్నాయి. అయితే ప్రస్తుతం ఈ సినిమాకు కొండపోలం జంగిల్ బుక్ అనే పేర్లు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. సోషల్ మీడియాలో క్రిష్ ఈ సినిమాను త్వరలో ఓటిటి రిలీజ్ చేస్తాడని వార్తలు ముమ్మరంగా ప్రచారం జరుగుతుంది. తాజా సమాచారం ప్రకారం.. ఈ పుకార్లకు చెక్ పెట్టడానికి క్రిష్ త్వరలోనే సినిమా టైటిల్ రివీల్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేయాలనీ భావిస్తున్నట్లు టాక్. చూడాలి మరి ఏం అప్డేట్ ఇస్తారో..!

## ప్రభాస్ సరసన మరో బాలీవుడ్ స్టార్ హీరోయిన్..!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. రాధేశ్యామ్ లాంటి క్లాస్ లవ్ స్టోరీ తర్వాత వరుసగా మాస్సివ్ సినిమాలను లైన్ లో పెట్టేసాడు. ఇప్పటికే రాధేశ్యామ్ విడుదలకు సిద్ధం అవుతుండగా.. మరోవైపు రెండు సినిమాలను బాలన్స్ చేస్తూ షూటింగ్ ఫినిష్ చేస్తున్నాడు. కేజీఎఫ్ సినిమాతో మాస్ హిట్ అందుకున్న డైరెక్టర్ ప్రశాంత్ నీల్. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో ప్రభాస్ 'సలార్' అనే సాలిడ్ మాస్ మూవీ చేస్తున్నాడు. ఆల్రెడీ ఈ సినిమాను వచ్చే ఏడాది విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాలో ప్రభాస్ జోడిగా శృతిహాసన్ నటిస్తోంది. సలార్ తో పాటుగా ప్రభాస్.. బాలీవుడ్ డైరెక్టర్ ఓంరౌత్ దర్శకత్వంలో 'ఆదిపురుష్' సినిమా చేస్తున్నాడు. రామాయణం నేపథ్యంలో పౌరాణిక చిత్రంగా ఆదిపురుష్ తెరకెక్కుతుంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన హీరోయిన్ గా కృతిసనన్ నటిస్తోంది.వీటితో పాటు ప్రభాస్ ఆల్రెడీ మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ సినిమాను ఓకే చేసాడు. సైంటిఫిక్ యాక్షన్ థ్రిల్లర్ గా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ ఏడాది దసరా సందర్భంగా నాగ్ అశ్విన్ తో సినిమా ప్రారంభం కానున్నట్లు వార్తలొస్తున్నాయి. పాన్ వరల్డ్ సినిమాగా నాగ్ అశ్విన్ ఈ సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. అయితే ఈ సినిమాలతో పాటు ప్రభాస్.. బాలీవుడ్ యాక్షన్ మూవీస్ డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఓ సాలిడ్ యాక్షన్ మూవీ ప్లాన్ చేశారు. త్వరలోనే రిలీజ్ డేట్ రాబోతున్న ఈ సినిమాలో ప్రభాస్ హీరోయిన్ గా బాలీవుడ్ సుందరి కత్రినా కైఫ్ నటించనున్నట్లు టాక్. ఇప్పటికి సాహో సినిమా నుండి ప్రభాస్ సినిమాలలో బాలీవుడ్ హీరోయిన్స్ మాత్రమే కనిపిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం.. ప్రభాస్ – సిద్ధార్థ్ సినిమాలో కత్రినా అంటే చూడాలి మరి ఈ పెయిర్ ఎలా ఉండబోతుందో..!

## సిక్స్ ప్యాక్ కార్మికుడిగా సూపర్ స్టార్ అల్లుడు..!




సూపర్ స్టార్ ఫ్యామిలీ నుంచి హీరోగా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చిన సుధీర్ బాబు.. కథాబలం ఉన్న సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. సినిమాలో కోసం ఎంత రిస్క్ అయినా తీసుకునే సుధీర్.. తన పాత్ర కోసం శక్తినంతా ధార పోస్తుంటారు. కఠినమైన వర్కౌట్స్ చేస్తూ పర్ఫెక్ట్ ఫిజిక్ ని మెయింటైన్ చేస్తూ వస్తున్నాడు. 'భాగీ' సినిమాలో తన బాడీని శాంపిల్ గా చూపించి.. 'వి' సినిమాలో కండలు తిరిగిన ఆరు పలకల దేహంతో విశ్వరూపం చూపించాడు. ఈరోజు కార్మికుల దినోత్సవం సందర్భంగా స్పెషల్ పోస్టర్ ద్వారా మరోసారి తన యాబ్స్ ని చూపించాడు.'ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గానికి సెల్యూట్..!! మనందరం ఒకరికొకరం' అంటూ సోషల్ మీడియా ద్వారా మే డే శుభాకాంక్షలు తెలియజేశారు సుధీర్ బాబు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ లో ఆయన సిక్స్ ప్యాక్ లుక్ వావ్ అనేలా ఉంది. బొగ్గు గనుల్లో పని చేసే కార్మికుడిగా టోపీ మరియు పనిముట్లు పట్టుకుని నిలబడ్డాడు. డిఫరెంట్ హెయిర్ స్టైల్ – గడ్డం మీసాలతో ఉన్న సుధీర్ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఇక సినిమాల విషయానికొస్తే సుధీర్ ప్రస్తుతం 'శ్రీదేవి సోడా సెంటర్' అనే సినిమా చేస్తున్నాడు. 'పలాస 1978' ఫేమ్ కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సుధీర్ ఫ్రెండ్ విజయ్ చిల్లా నిర్మిస్తున్నారు. అలానే ఇంద్రగంటి మోహనకృష్ణతో 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' అనే సినిమా చేస్తున్నాడు. దీనికి సుధీర్ బాబు నిర్మాతగా కూడా వ్యవహరిస్తుండటం విశేషం.


## బ్లాక్ బస్టర్ కాంబోపై క్రేజీ రూమర్..!



సూపర్ స్టార్ మహేష్ బాబు – డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వచ్చిన 'సరిలేరు నీకెవ్వరు' సినిమా బ్లాక్ బస్టర్ గా బాప్ అనిపించుకుంది. ఇది మహేష్ కెరీర్లోనే అత్యధిక కలెక్షన్స్ సాధించిన సినిమాగా నిలిచింది. ఈ నేపథ్యంలో వీరిద్దరి కలయికలో మరో మూవీ రానుందని ఎప్పటి నుంచో వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇటీవల 'గాలి సంపత్' ప్రమోషన్స్ లో మహేష్ తో ఇంకో సినిమా ఉండొచ్చని కలిసి మాట్లాడాలని డైరెక్టర్ అనిల్ చెప్పుకొచ్చారు. దీంతో మహేష్ నెక్స్ట్ ప్రాజెక్ట్ అనీల్ తోనే ఉంటుందని అందరూ భావించారు. అయితే ఇప్పుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తో 'చ%బూావీదీ%28' ప్రాజెక్ట్ కి కమిట్ అయ్యారు మహేష్.ప్రస్తుతం పరశురామ్ దర్శకత్వంలో చేస్తున్న 'సర్కారు వారి పాట' సినిమా తర్వాత త్రివిక్రమ్ సినిమానే ఉంటుంది. దీని తర్వాత దర్శకధీరుడు రాజమౌళి తో ఓ పాన్ ఇండియా మూవీ చేయాల్సి ఉంది. దీంతో అనిల్ రావిపూడితో సినిమా ఉండకపోవచ్చని అనుకున్నారు. అయితే తాజాగా సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం మహేష్ – అనిల్ కాంబినేషన్ లో కచ్చితంగా మరో సినిమా చేస్తారని తెలుస్తోంది. కాకపోతే ప్రస్తుతం మహేష్ కమిటైన సినిమాల తర్వాతే ఉంటుందని అంటున్నారు. అంతేకాకుండా ఇది 'సరిలేరు నీకెవ్వరు' సినిమాకి సీక్వెల్ అని కూడా టాక్ వస్తోంది. ఇందులో నిజమెంతో తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే. ఇకపోతే అనిల్ రావిపూడి ప్రస్తుతం 'ఎఫ్ 3' సినిమాపై వర్క్ చేస్తున్నాడు. దీని తర్వాత నందమూరి బాలకృష్ణ తో ఓ సినిమా చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## నేను చిల్ అయిపోతాను.. మీరు థ్రిల్ అయిపోతారు: హీరో






"అల్లు శిరీష్.." పరిచయం అవసరం లేని పేరు. ప్రముఖ నిర్మాత కుమారుడు స్టార్ హీరో సోదరుడు.. ఎదుగుతున్న హీరో. అల్లుశిరీష్ సినిమాలు కాస్త టైమ్ పడుతుందేమోగానీ.. ఆయన ఇవ్వుడి వ్వుడే ప్రేక్షకులకు చేరడానికి అప్డేట్స్ మాత్రం వెంటనే చేరిపోతుంటాయి. సోషల్ మీడియాలో అంతగా యాక్టివ్ గా ఉంటారు మరి!తన కెరీర్ తోపాటు పర్సన్ విషయాలను కూడా ఫ్యాన్స్ తో షేర్ చేసుకుంటూ ఉంటారు శిరీష్. తాజాగా సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. ఇందులో ఒక ఫొటో షేర్ చేసిన ఆయన.. తను ఎంతో ఇష్టపడే ప్లేస్ ఇదేనని చెప్పారు.తాను ఎక్కువగా హ్యాంగ్ అవుట్ అయ్యేది మూడు ప్రాంతాల్లో అని చెప్పారు. అందులో ఒకటి కాఫీ షాప్ అని తెలిపిన శిరీష్.. రెండో బుక్ స్టోర్స్ అని చెప్పారు. ఇక మూడో ప్రదేశం ఏదైనా ఉందంటే.. ఇప్పుడు షేర్ చేసిన ఫొటోలోని చోటు అని వెల్లడించారు. అయితే.. ఆ చోటు ఫారెన్ లోదో.. మరెక్కడిదో కాదు. వాళ్ల ఇంట్లోని గార్డెన్ ప్రాంతం! అవును.. ఈ ప్లేస్ లో తను చిల్ అవుతూ ఉంటాడట.ఇక శిరీష్ సినిమాల గురించి చూస్తే.. తన లాస్ట్ మూవీ ఏబీసీడీ. ఈ చిత్రం వచ్చి చాలా కాలమైంది. ఆ తర్వాత కొవిడ్ తో మరింత గ్యాప్ వచ్చింది. అయితే.. ప్రస్తుతం బ్యూటీ అనూ ఇమ్మాన్యుయేల్ తో ఓ సినిమా చేస్తున్నారు శిరీష్.

## చైతూ సినిమా కూడా ఆగిపోయింది



కరోనా సెకండ్ వేవ్ తో దేశ వ్యాప్తంగా సినిమాల షూటింగ్ లకు బ్రేక్ లు పడ్డాయి. చిన్నా చితకా సినిమాల షూటింగ్ లు పది లేదా ఇరవై మందితో జరుపుతున్నారు కాని పెద్ద సినిమాలు మాత్రం ఆగిపోయాయి. మొండిగా షూటింగ్ జరిపిన కొన్ని సినిమా లు కరోనా కారణంగా నిలిచి పోయిన విషయం తెల్సిందే. మొత్తంగా హైదరాబాద్ లో ఒకటి రెండు పెద్ద సినిమాలు మినహా మొత్తంగా ఆగిపోయాయి. అయితే ఇటలీకి వెళ్లిన నాగచైతన్య 'థ్యాంక్యూ' మాత్రం కంటిన్యూగా షూటింగ్ జరుపుకుంటూ ఉందని ఇటీవలే వార్తలు వచ్చాయి.థ్యాంక్యూ సినిమా షూటింగ్ కూడా తాత్కాలికంగా నిలిచి పోయింది. ఇటలీలో షూటింగ్ జరుపుకుంటున్న థ్యాంక్యూ తో ప్రకాష్ రాజ్ తో పాటు మరి కొందరు నటీ నటులు ఇండియా నుండి జాయిన్ అవ్వాల్సి ఉంది. కాని ఇండియాలో కరోనా సెకండ్ వేవ్ తో లక్షల కేసులు నమోదు అవుతున్న కారణంగా ఇటలీకి ఇండియా నుండి విమానాలను నిలిపి వేశారు. దాంతో వారు థ్యాంక్యూ టీమ్ తో ఇక్కడ నుండి వెళ్లి కలువలేక పోయారు.షూటింగ్ ప్రకాష్ రాజ్ జాయిన్ కాకుంటే చేయడం కష్టం. ఇప్పటికే అనుకున్న మేరకు సన్నివేశాలను చిత్రీకరించారు. కనుక ప్రస్తుతానికి షూటింగ్ ను నిలిపి వేశారు. చిత్ర యూనిట్ సభ్యులు ఇండియాకు తిరిగి వస్తారా లేదంటే కొన్నాళ్లు అక్కడే వెయిట్ చేస్తారా అనేది చూడాలి. థ్యాంక్యూ సినిమాకు మనం దర్శకుడు విక్రమ్ కుమార్ దర్శకత్వం వహిస్తుండగా దిల్ రాజు నిర్మిస్తున్న విషయం తెల్సిందే.

## ఇక సొంతంగా.. ఫైర్ బ్రాండ్ మరింత పెచ్చిపోతుందేమో

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ ఎప్పుడు ఏదో ఒక విషయమై సోషల్ మీడియాలో ఈమధ్య ఉంటూనే ఉంది. తనకు సంబంధం ఉన్నా లేకున్నా ట్రెండింగ్ విషయాలపై స్పందిస్తూ వివాదాస్పదంగా వ్యాఖ్యలు చేస్తూ ఉంటుంది. తన సినిమాల ప్రమోషన్ల సమయంలో కూడా వివాదాలను రాజేసేలా మాట్లాడటం ఈమెకు అలవాటు. ఇప్పటి వరకు ఈమె ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే ఇప్పటి వరకు చేసిన సినిమాలన్నీ కూడా వేరే బ్యానర్ ల్లో కాని ఇకపై సొంత బ్యానర్ లో సినిమాలను నిర్మించేందుకు సిద్ధం అయ్యింది.వివాదాస్పద హీరోయిన్ గా పేరు రావడంతో ఈ అమ్మడిని పలురు స్టార్ ఫిల్మ్ మేకర్స్ దూరంగా పెట్టాలని భావిస్తున్నారు. దాంతో కంగనా సొంతంగా నిర్మాణ సంస్థను మొదలు పెట్టింది. తనకు ఇష్టమైన సక్సెస్ ఫుల్ చిత్రం మణికర్ణిక పేరును తన బ్యానర్ కు పెట్టింది. మణికర్ణిక ఫిల్మ్స్ అంటూ బ్యానర్ పేరును పెట్టిన కంగనా త్వరలోనే ఒక సినిమాను నిర్మించేందుకు సిద్దం అవుతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటి వరకు ఇతర బ్యానర్ ల్లో నటించడం వల్ల కంగనా వివాదాల విషయంలో కాస్త తగ్గినా ఇక సొంత బ్యానర్ కనుక రెచ్చి పోవడం ఖాయం అంటున్నారు.కంగనా తన సొంత బ్యానర్ లో మొదటి ప్రాజెక్ట్ గా డిజిటల్ ప్లాట్ ఫామ్ కోసం వెబ్ సిరీస్ ను తెరకెక్కించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత తర్వాత సినిమాల్లో కూడా ఈమె నిర్మాణ సంస్థ ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కంగనా ప్రస్తుతం తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత పాత్రలో తలైవి సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా త్వరలో హిందీ.. తమిళం.. తెలుగు భాషల్లో విడుదల కాబోతుంది.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989